RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 134 పేజీలు: 08మంగళ వారం28అక్టోబర్2025





## వీధి కుక్కలతో దేశం పరువు పోతోంది

ప్రజా గొంతుక డెస్క్ వీధికుక్కల కారణం భారత ప్రతిష్ఠ అంతర్జాతీయ స్థాయిలో దెబ్బతింటోందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. వీధి కుక్కల క్రూరత్వం, దాడులు పెరగడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. వీధి కుక్కల దాడి ఘటనలు నిరంతరం జరుగుతున్నాయని, మన దేశాన్ని విదేశీయులు కించపరిచేలా మాట్లాడటానికి ఇవి ఆస్కారం కలిగిస్తున్నాయని వ్యాఖ్యానించింది.అంతేకాదు.. గత ఆగస్టులో కోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేస్తున్నారా? లేదా? అని రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ప్రశ్నించింది. అదేసమయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నదీ వివరించకపోవడాన్ని, అఫిడవిట్లు దాఖలు చేయకపోవడాన్ని కోర్టు తప్పుబట్టింది. ఇలా అయితే.. తామే ఈఆదేశాలు జారీ చేస్తామని హెచ్చరించింది. గత ఆదేశాలకు అనుగుణంగా అఫిడవిట్లు దాఖలు చేయని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు న్యాయమూర్తి జస్టిస్ విక్రమ్ నాథ్ సమన్లు జారీ చేశారు.



## ఆటోలు ఎక్కి హరీశ్ వినూత్న నిరసన

### ఆటో కార్మికుల బతుకులు ఆగమై రెండేళ్లయింది

ప్రజా గొంతుక డెస్క్ రెండేండ్లయినా ఆటో కార్మికుల బతుకులు ఆగమైతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యే,కీలక నేత హరీశ్‌రావు ప్రశ్నించారు.ఇప్పుడు రాహుల్‌గాంధీ హైదరాబాద్‌కు ఎప్పుడొచ్చినా మొత్తం ఆటోలన్నీ తీసుకెల్లి శంషాబాద్‌లో అడ్డంపెట్టి ఆటో కార్మికులు నిరసన తెలుపుతారని హెచ్చరించారు. ఆటో కార్మికులు సీఎం రేవంత్‌రెడ్డి కళ్లు తెరిపించాలని, రాహుల్ గాంధీకి ఆటో కార్మికుల బాధలు తెలియాలని బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఇలా ఆటోలు ఎక్కి నిరసన తెలుపుతున్నట్టు తెలిపారు.వెంటనే ఆటో కార్మికులకు బాకీ పడిన ఏటా రూ.24 వేలను ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఓట్ల కోసమే బీఆర్ఎస్ డ్రామాలు

ప్రజా గొంతుక డెస్క్ హరీష్ రావు విమర్శలకు తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మన్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. జూబ్లీ ఉపఎన్నిక కోసం బీఆర్ఎస్ డ్రామాలు ఆడుతోందన్నారు.





## దూసుకొస్తున్న మొంథా తుఫాను

ప్రజా గొంతుక డెస్క్ రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ తుఫాను ప్రభావం ప్రారంభమైంది. మంగళవారం రాత్రికి తుఫాను తీరం దాటుతుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.ఇప్పటి కే పలు ప్రాంతాల్లో వర్షాలు మొదలయ్యాయి. మొంథా తుఫాను తీవ్ర రూపం దాల్చుతోంది. ప్రస్తుతం ఆగ్నేయ బంగాళాఖాతం మీదుగా గంటకు 16 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ వాయవ్య దిశగా కదులుతున్నది. కాకినాడకు ఆగ్నేయంగా 680 కిలోమీటర్లు, విశాఖకు ఆగ్నేయంగా 710 కి.మీ. దూరంలో కేంద్రీకృతమైం ఉంది. మంగళవారం తీవ్ర తుఫానుగా మారి సాయంత్రం కాకినాడ దగ్గర తీరం దాటుతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది.



## కేంద్ర ఎన్నికల సంఘం సంచలన ప్రకటన




ప్రజా గొంతుక డెస్క్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై కేంద్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన చేసింది. బిహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ విజయవంతంగా పూర్తయిందని స్పష్టం చేసింది. మరో 12 రాష్ట్రాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించబోతున్నట్లు తెలిపింది.

## కొన్ని పొరపాట్లు మేము చేసుండొచ్చు



ప్రజా గొంతుక డెస్క్ తాము కూడా కొన్ని కొన్ని పొరపాట్లు చేసి ఉంటే చేసుండొచ్చు కానీ.. ఇండియాలో మైనార్టీలకు కేసీఆర్ చేసినన్ని పనులు ఇంకెవరూ చేయలేదని కొనియాడారు.

## డిజిటల్ అరెస్ట్ దేశానికే సవాల్



ప్రజా గొంతుక డెస్క్ డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ నేరగాళ్లు ప్రజలను బెదిరింపులకు గురి చేస్తూ..భారీ మొత్తంలో డబ్బును కాజేస్తుం డడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆందోళన వ్యక్తం చేశారు.డిజిటల్ అరెస్టును ప్రజలకు ఉన్న అత్యంత భయంకరమైన ప్రమాదాల్లో ఒకటిగా పేర్కొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం28అక్టోబర్2025



# పత్తి రైతులకు కపాస్ కిసాన్ యాప్ పై అవగాహన."మండల వ్యవసాయ శాఖ అధికారి బి రామకృష్ణ"

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:27:: మద్దూరు న్యూస్:: కేంద్ర ప్రభుత్వం పత్తి రైతుల కోసం ప్రారంభించినటువంటి కపాస్ కిసాన్ యాప్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాక అధికారి బూరెల రామకృష్ణ అన్నారు. ఈ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ ఎలా చేసుకోవాలి అనే విషయంపై సోమవారం పత్తి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతుల సందేహాలను నివృత్తి చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ కపాస్ కిసాన్ యాప్ పంట ఉత్పత్తులను కనీస మద్దతు ధర (ఎం.ఎస్.పి) సులభంగా, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అమ్ముకోవడానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఆధార్ నంబర్ తో స్వీయ-నమోదుతో పాటు మార్కెట్లో రద్దీని తగ్గించడానికి క్యూలను నివారించడానికి స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని అన్నారు. రైతులకు ఈ విషయంపై ఎటువంటి సమస్యలు ఉన్న అందుబాటులో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజు, మద్దూరు మండల రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# చెన్నారావుపేట ఉప పోస్టాఫీస్

ఇప్పుడు మీ ఇంటికే ం బ్యాంకిం.గ్, ఇన్సూరెన్స్, డిజిటల్ సేవలు! వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 27 అక్టోబర్ 2025.సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టు ఆఫీసెస్, వరంగల్ డివిజన్ వారి సూచనల మేరకు,చెన్నారావుపేట ఉప పోస్టుమాస్టర్ గ్రామ ప్రజలకు అన్ని ఆధునిక పోస్టల్ సేవలను అందించడానికి సిద్ధంగా ఉన్నారు.అందుబాటులో ఉన్న సేవలు:పర్సనలైజ్డ్ / ఇన్‌స్టంట్ ఏటీఎం కార్డులు మొబైల్ బ్యాంకింగ్ %థ% ఇంటర్నెట్ బ్యాంకింగ్ఫోన్‌పే, గూగుల్‌పే ద్వారా డిజిటల్ చెల్లింపుల యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ %థ% లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలు గ్రాహక అనుభవం (కస్టమర్ ఎక్స్పీరియన్స్ ): "పోస్టాఫీస్ ద్వారా నాకు ఇన్‌స్టంట్ ఏటీఎం కార్డ్ వచ్చింది.కొన్ని నిమిషాల్లోనే మొబైల్ బ్యాంకింగ్ యాక్టివ్ అయ్యింది.ఇప్పుడు గ్రామం బయటకు వెళ్లకుండా డబ్బు తీసుకోవడం, పంపడం చాలా సులభం అయింది."శివ. చెన్నారావుపేట గ్రామం. ప్రతీ ఇంటికీ %–% ప్రతీ అవసరానికీ %–% ఒకే చిరునామా! చెన్నారావుపేట ఉప పోస్టాఫీస్. గ్రామ ప్రజలందరూ ఈ ఆధునిక పోస్టల్ సేవలను వినియోగించుకొని ప్రయోజనం పొందగలరు.



# మల్లు భట్టి విక్రమార్క పర్యటనను విజయవంతం చేయండి

మిరియాల వెంకటరమణ గుప్తా ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మధిర పట్టణ డివిజన్ అధ్యక్షుల సమావేశం నిర్వహించటం జరిగింది ఈ సమావేశంలో మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్త మాట్లాడుతూ గౌరవ ఉప ముఖ్యమంత్రి వర్యులు విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదగా రేపు మధిర నియోజకవర్గం లో ఒకే రోజు రూ. 43 కోట్లతో వివిధ విద్యుత్ శాఖ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు.
మధ్యాహ్నం 11:30 నిమిషములకు మధిర పట్టణంలో రూ. 28 కోట్ల రూపాయల వ్యయంతో విద్యుత్ అండర్ కేబుల్ పనులకు మరియు మడుపల్లి లో మూడు కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న నూతన సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు వైరా రోడ్డు నందు జిలుగుమాడు సబ్ స్టేషన్ వద్ద శంకుస్థాపన చేయనున్నారు.కావున మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు డివిజన్ కమిటీ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు యూత్ కాంగ్రెస్ సభ్యులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరడమైనది ఈ సమావేశంలో డివిజన్ కమిటీ సభ్యులు షేక్ జహంగీర్, బుల్లెద్దు రాజేంద్ర బాణావత్ వెంకటరమణ నాయక్, షేక్ బాజీ తలుపుల వెంకటేశ్వర్లు మాగం ప్రసాద్ కోటా డేవిడ్ బండారు నరసింహారావు మోదుగుబాబు షేక్ రబ్బానీ గౌసుద్దీన్ మైలవరపు చక్రి, గద్దల విజయ్ సువర్ణ కంటి రామకృష్ణ నాగబోయిన రామారావు సబ్జా ప్రసాద్ దోర్నాల సునీల్ మొదలవారు పాల్గొన్నారు.

# హాలో విద్యార్థి చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం




ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట ప్రతినిధి / రాజు బి ఆర్ఎస్వి ఆధ్వర్యంలో ఈ నెల చలో కలెక్టరేట్29నబిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లుశ్రీనివాస్ యాదవ్ గారి ఆదేశానుసారం ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు నల్లగాష హరీష్ యాదవ్ మాట్లాడుతు....పెండింగ్ లో ఉన్న ఫీజురీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం విద్యాశాఖకు మంత్రి లేకపోవడం వల్ల అనేక సమస్యలు విద్యారంగంలో నెలకొన్నాయి..విద్యార్థులకు ఫీజురీయింబర్స్మెంట్ కాకపోవడం వల్ల పై చదువులకు వెళ్ళడానికి విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్ట్ పనులు చేసిన తమ మంత్రులకు బిల్లులు క్లియర్ చెసింది కానీ విద్యాసంస్థ యాజమాన్యం లకు మాత్రం ఫీజురీయింబర్స్మెంట్ బిల్లులు క్లియర్ చేయలేకపోయారు..పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు ప్రభుత్వం విడుదల చేసె వరకు బిఆర్ఎస్వీ తరుపున మా పోరాటం ఆగదు...

# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో
## పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.




వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 27 అక్టోబర్ 2025.జూబ్లీహిల్స్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు కోసం ప్రచారం నిర్వహించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి . జూబ్లీహిల్స్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత గెలుపు కోసం , ఆటో ఎక్కిఆటో డ్రైవర్ తో మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకున్నారు. రాజ్యసభ సభ్యులు మద్దిరాజు రవిచంద్ర , మాజీ మంత్రి గంగుల కమలాకర్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి , ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే రసమయి బాల కిషన్ లతో పాటు స్థానిక కార్పొరేటర్, నల్ల బెల్లి మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి , అడ్వకేట్ కొమ్ము రమేష్ , నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్ , తోకల నర్సింహారెడ్డి, తోటకూరి రాజు , లావుడ్య తిరుపతి , అనుముల రఘు పతి రెడ్డి తో పాటు నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.




# నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు.

ఫ్లెమింగ్ లాబొరేటరీ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో,శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 27:మెదక్ జిల్లా. శివంపేట మండలం, నవబుపేట్ గ్రామంలోని ఫ్లెమింగ్ లాబొరేటరీస్ లిమిటెడ్ సంస్థ సామాజిక బాధ్యత సిఎస్ఆర్ సిఎస్ఆర్ నిధుల ద్వారా లచ్చిరెడ్డి గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన శుద్ధ జల వితరణ కేంద్రం వాటర్ ప్లాంట్ ను నేడు ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సంస్థ యొక్క చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రీ జి.రామ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ ధరణి శ్రీనివాస్ ఏజీఎమ్, శ్రీ జె.మనోహర్ హెడ్ హెచ్ఆర్ , శ్రీ జి.రాజేంద్ర సైట్ హెచ్ఆర్ తదితర సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.గ్రామ నాయకులు శ్రీ ఏ. శ్రీనివాస్ రెడ్డి మరియు శ్రీ ఈ. అశోక్ రెడ్డి,మాజీ సర్పంచులు, శ్రీ ఆర్. రామి రెడ్డి మాజీ ఉప సర్పంచ్, శ్రీ రంగ సురేష్ గౌడ్, శ్రీ సిహెచ్. నరసింహ రెడ్డి మరియు ఇతర గ్రామస్తులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించ%శీ%డమే మా సిఎస్ఆర్ కార్యక్రమాల ప్రధాన లక్ష్యం. ఈ నీటి శుద్ధి కేంద్రం ద్వారా లచ్చిరెడ్డి గూడెం ప్రజలకు ఆరోగ్యకరమైన తాగునీరు అందుబాటులోకి వస్తుంది.అని పేర్కొన్నారు.గ్రామ పెద్దలు సంస్థకు కృతజ్ఞతలు తెలుపుతూ ఫ్లెమింగ్ లాబొరేటరీస్ లిమిటెడ్ సంస్థ మా గ్రామ అభివృద్ధికి పూనుకున్న తీరు అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.






# రక్తదాన శిబిరంలో పాల్గొన్న సంగెం రమేష్.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 27 అక్టోబర్ 2025.పోలీస్ అమరవీరుల జ్ఞాపకార్థం - రక్తదాన శిబిర కార్యక్రమాన్ని నర్సంపేట పట్టణం లోని సిటిజన్ క్లబ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు దాతలు రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. నర్సంపేట డివిజన్ పోలీస్ వారు నిర్వహించిన రక్తదానం కార్యక్రమం లొ పాల్గొని , సంగెం రమేష్ కూడా రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లనర్సంపేట ఏసీపీ, డీసీపీ ,సిఐ మరియు అన్ని మండలాల ఎస్సై లు పాల్గొన్నారు.

ఇట్లు
సంగెం రమేష్ .
నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ
జిల్లా ప్రధాన కార్యదర్శి ) .




# మల్లారం పాఠశాలకు మైక్ సెట్ వితరణ

ప్రజా గొంతుక న్యూస్ //ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మండల పరిధిలోగల పేద విద్యార్థులు చదువుతున్న మల్లారం ప్రాథమిక పాఠశాల కు కటికి వెంకయ్య నాయుడు – లోవ లక్ష్మి ల దంపతులు రు 10,000/- (పది వేల రూపాయలు) విలువైన మైక్ సెట్ ను తల్లాడ మండల విద్యాధికారి నెమ్మకంటి దామోదర ప్రసాద్ చేతుల మీదగా వితరణ చేయడం జరిగింది.మల్లారం ప్రభుత్వ పాఠశాల కు ఎంతో అవసరమైన సౌండ్ సిస్టమ్ ను అందజేసిన రాఘవ స్టీల్స్ ఎలక్ట్రికల్స్ పెయింట్స్ అధినేత శ్రీ కటికీ వెంకయ్య నాయుడుకి తల్లాడ మండల విద్యాధికారి ఎన్.దామోదర ప్రసాద్ మల్లారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరి బాబు ఉపాధ్యాయులు పి. అనిల్ కుమార్ కామిరెడ్డి వేంకటేశ్వర రెడ్డి కృతజ్ఞతలు తెలియజేసినారు.

## పలు కార్యక్రమాల లో పాల్గొన్న మాజీ జిల్లా ప్రజా
# పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు




ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణ మాజీ వైస్ సర్పంచ్ డోగుపర్తి సత్యం బాబు మనవరాలు మొదటి పుట్టినరోజు వేడుకలకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన మాజీ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ మధిర బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజు అనంతరం అల్లినగరం మాజీ సర్పంచ్ వాసిరెడ్డి బాబురావు తండ్రి ఇటీవల కాలంలో స్వర్గస్తులైనందున వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగినది. మడుపల్లి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త వేల్పుల శ్రీను వారి నాన్నగారు ఇటీ మధ్య కాలంలో అనారోగ్యానికి గురవడం వలన వారిని పరామర్శించడం జరిగినది.తధానంతరం మేడికొండ చిన్నపదశదిన కార్యక్రమానికి హాజరైనారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారి నాగేశ్వరరావు మధిర బిఆర్ఎస్ పార్టీ పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి మాజీ సర్పంచ్ చావా వేణు బాబు శివాలయం మాజీ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు మాజీ కౌన్సిలర్ వైవి అప్పారావు బోనగిరి నారాయణ ఆళ్ల నాగబాబు కోన నరేందర్ రెడ్డి వంగవీడు గ్రామ మాజీ సర్పంచి బొగ్గుల వీరారెడ్డి జల్ల కృష్ణారావు గుండాల సర్వయ్య వేల్పుల శ్రీనివాసరావు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన తల్లాడ పట్టణవాసి గోపిశెట్టి సుస్మిత.




ప్రజా గొంతుక న్యూస్ //ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ పట్టణానికి చెందిన గోపిశెట్టి సుస్మిత మండల ప్రజా పరిషత్ అధికారి(ఎంపీడీవో)గా బాధ్యతలు చేపట్టారు. మహబూబాబాద్ లోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోగా ఆమె తొలిసారిగా బాధ్యతలు చేపట్టారు. ఈ మధుర క్షణాన్ని తన తల్లిదండ్రులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, విజయమ్మ దంపతులు కళ్ళారా వీక్షించారు. తమ బిడ్డ చదువులో రాణించి ఉన్నత ఉద్యోగాన్ని సంపాదించి బాధ్యతలు చేపట్టినది చూసి తల్లిదండ్రులకు నవ్వులతో కడుపు నిండిపోయింది. తొలుత ఆమె మహబూబాబాద్ కలెక్టర్ కార్యాలయంలో జెడ్పీసీఈవో డి. పురుషోత్తంను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. వారికి ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. తల్లాడ పట్టణానికి చెందిన ఆడబిడ్డ మహబూబాబాద్ లో ఉన్నతాధికారిగా బాధ్యతలు చేపట్టడం పట్ల తల్లిదండ్రుల ఆనందం వెలకట్టలేనిది.

# దాతల సహకారంతో ఖాజీపురం గ్రామం లో పరిశుభ్రత కార్యక్రమం



ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు దాదాపు సంవత్సర కాలం నుంచి ఖాజీపురం గ్రామం లోనీ అన్ని వీధులలో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి దోమలు పాములు హాని కర జంతువులు సంచరించడం వల్ల గ్రామ ప్రజలు రోడ్ల మీద నడవడానికి కూడా తీవ్రంగా ఇబ్బంది పడడంతో గ్రామ మాజీ సర్పంచ్ షేక్ నజీర్ మాజీ ఉప సర్పంచ్ షేక్ అక్మల్ పెద్దలు షాహిద్ లాల్ మొహమ్మద్ పఠాన్ ఖాన్ మొదలైన పెద్దల ఆధ్వర్యంలో గ్రామ పెద్దల సహకారంతో ఖాజీపురం గ్రామంలోనీ వీధులలో రోడ్లకు ఇరువైపుల ఉన్న కంప పిచ్చిమొక్కలు తొలగింపు కార్యక్రమం చేపట్టడం జరిగింది.



## సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏ యం సి ఛైర్మన్ బండారు నరసింహారావు

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండల పరిధిలోని మాటూరు మంజీత్ కాటన్ మిల్లో ఏర్పాటుచేసిన సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని మధిర మార్కెట్ కమిటీ ఛైర్మన్ బండారు నరసింహారావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పత్తి పంటను సీసీఐ కొనుగోలు కేంద్రానికి తీసుకొని వచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాంబాబు వైస్ ఛైర్మన్ ఐలూరు సత్యనారాయణ రెడ్డి మార్కెట్ సెక్రటరీ చంద్రశేఖర్ మండల పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మిర్యాల రమణ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 27:మెదక్ జిల్లా.శివంపేట మండలం, కొంతన్ పల్లి గ్రామానికి చెందిన వీరబోయిన లచ్చవ్వ గత కొన్ని రోజులతో అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది.ఈ విషయం గ్రామస్తులు ద్వారా తెలుసుకున్న శివంపేట మండల పాక్స్ ఛైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి వారి కుటుంబానికి తన సొంత డబ్బులు అక్షరాల 5,000 వేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గుణాల రాములు, చాకలి శ్రీనివాస్ వీరబోయిన బిక్షపతి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి, దళారులను నమ్మి మోసపోవద్దు. “మండల వ్యవసాయ శాఖ అధికారి బి.రామకృష్ణ”



(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:27:: మద్దూరు న్యూస్::ప్రభుత్వం నిర్దేశించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి బూరెల రామకృష్ణ అన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు, మద్దూరు మండల పరిధిలో ఏర్పాటు చేసిన ఐకేపీ సెంటర్ ను సోమవారం సందర్శించినట్లు తెలియజేశారు. ఈ ఏట వర్షా కాలంలో పండించిన వరి ధాన్యాన్ని రైతులకు మధ్ధతు ధర కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్మకాలు జరిపి మద్దతు ధర పొందాలని అన్నారు. మండలంలో ఐకేపీ కొనుగోలు కేంద్రాలలో మూడు సెంటర్లు మరియు పి.ఎ.సి.ఎస్ అధ్వర్యంలో ఎనమిది సెంటర్లు నిర్ణయించినట్లు తెలియజేశారు. ముఖ్యంగా రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని తేమ శాతం 15 కు ఎక్కువ కాకుండా చూసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఈఒ రాజు మరియు సెంటర్ ఇంచార్జ్ కనకలక్ష్మి అదేవిధంగా రైతులు తదితరులు పాల్గొన్నారు.






# గద్దల సిరి కి గోల్డ్ మెడల్

ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ బోనకల్:: మేడ్చల్ డి.ఆర్.ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఈ నెల 24 25 తేదీలలో జరిగిన టేబుల్ టెన్నిస్ రాష్ట్ర స్థాయి పోటీలలో ఖమ్మం సాహితీ జూనియర్ కాలేజీ లో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుచున్న బోనకల్ మండలం జానకిపురం గ్రామానికి చెందిన విద్యార్థిని గద్దల సిరి అండర్- 17 బాలికల విభాగం నందు డబుల్స్ లో గోల్డ్ మెడల్ సింగిల్స్ లో రజిత పథకాలు సాధించింది.కోచ్ సాంబ మూర్తి తన శిక్షణలో సిరి మెడల్స్ సాధించడం పట్ల తన సంతోషాన్ని వ్యక్త పరిచారు.గోల్డ్ మెడల్ సాధించిన సిరిని ఖమ్మం జిల్లా క్రీడల అధికారి సునీల్ రెడ్డి టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు బాలసాని విజయ్ సిరి ని అభినందించారు.తమ కూతురుకి శిక్షణ ఇచ్చి గోల్డ్ మెడల్ సాధనకు కృషి చేసిన కోచ్ సాంబమూర్తి కి సిరి తల్లిదండ్రులు కృత్షతలు తెలియజేశారు.

# ప్రదానోపాధ్యాయురాలు పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం


k SRINIVAS


Parmesh

టి ఎస్ యుటిఎఫ్ చౌటుప్పల్ మండల శాఖ చౌటుప్పల్ : (ప్రజా గొంతుక న్యూస్)మహబూబ్నగర్ జిల్లా రేవల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన టీఎస్ యుటిఎఫ్ చౌటుప్పల్ మండల శాఖ.ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇటీవల ప్రభుత్వం ఉద్యోగం పొందిన ఒక వ్యక్తికి ధ్రువీకరణ పత్రం అడగగా అతడు చదివిన రెండవ తరగతి వరకు ఇవ్వడానికిఅంగీకరించినప్పటికీ,పాఠశాలలో చదవని 3 నుండి 5వ తరగతి వరకు ధ్రువీకరణ పత్రం ఇవ్వమని అడగగా,నిరాకరించిన ప్రధానోపాధ్యాయురాలు పై స్థానిక పోలీస్ అధికారి సహాయంతో దాడి చేయడాన్ని హేయమైన చర్యగా ఉపాధ్యాయ లోకం భావిస్తున్నది.చట్టాన్ని కాపాడవలసిన పోలీసులే తప్పుడు ధృవీకరణ పత్రం ఇవ్వమని అడిగిన సదరు వ్యక్తికి సపోర్ట్ చేస్తే చట్టాలను కాపాడే వారు ఎవరని ఉపాధ్యాయ సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండడానికి విచారణ చేసి సదరు పోలీసు అధికారిపై శాఖపరమైన చర్యలు చేపట్టవలసిందిగా టీఎస్ యుటిఎఫ్ చౌటుప్పల్ మండల శాఖ డిమాండ్ చేస్తుంది.టీఎస్ యుటిఎఫ్ చౌటుప్పల్ మండల శాఖ అధ్యక్షులు కె. శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి ఎస్. పరమేశం.

# మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

## చేతులమీదుగా ఫంక్షన్ హాల్‌కు ప్రారంభం.



(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 27:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని తుమ్మలూరు రెవెన్యూ పరిధిలో కొత్తగా నిర్మించిన కాకి కుమార్ ముదిరాజ్ ఫంక్షన్ హాల్‌ను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి సోమవారం ఉదయం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కాకి కుమార్ ముదిరాజ్ కుటుంబ సభ్యులు శాలువా కప్పి,జ్ఞాపిక అందజేసి ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లో భారీ చేరికలు



చౌటుప్పల్: ( ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ సమక్షంలో మాజీ ఎం పి పి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వర్కురి రవి కి కాంగ్రెస పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమని బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లో జానింగ్ కావడం జరిగిందని. గ్రామ శాఖ అధ్యక్షులు చెంచల శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు ముప్పా జంగారెడ్డి బూత్ కన్వీనర్ గంధం ఆంజనేయులు,సీనియర్ నాయకులు వర్కురి రాజు మంటిపల్లి రాజు చిరుకూరి లక్ష్మారెడ్డి పరిదం సురేష్ చిరుకూరి రంగారెడ్డి పరిదం రమణ వర్కురి మల్లేష్ వర్కురి బాను మంటిపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి లో 106 దరఖాస్తులు

జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వా న్ కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ మండలాల నుండి వచ్చిన దరఖాస్తుదారుల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వా న్ స్వీకరించి సంబంధిత అధికారులకు ఇస్తూ అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి ఆయా శాఖలకు సంబంధించిన 106 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# రాంలీలా మైదానంలో రక్తదాన శిభిరం

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 27 ( ప్రజా గొంతుక ) రాంలీలా మైదానంలో సన్‌షైన్ స్ట్రీట్స్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు సందీప్ కుమార్ కలకుర్తి నేతృత్వంలో రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో అనేక మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈ సందర్భంగా రక్తదాతలకు ధన్యవాద సూచకంగా సర్టిఫికెట్లు అందజేసిన సందీప్ కుమార్ కలకుర్తి, “ప్రతి రక్తదానం ఒక ప్రాణాన్ని కాపాడగలదని గుర్తుంచుకోవాలని థలసేమియా క్యాన్సర్ రోగులకు ఈ రక్తదానం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన సన్‌షైన్ స్ట్రీట్స్ సభ్యులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం28అక్టోబర్2025

# పాత చర్ల శివాలయం వద్ద మహా అన్నదానం




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాచర్ల మండలం, కార్తీక మాస మొదటి సోమవారం సందర్భంగా పాత చర్లలోని శివ ఆలయం వద్ద మహా అన్న దాన కార్యక్రమం జరిగింది.ఆలయ కమిటీ ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంకు భారీ సంఖ్యలో భక్తులు హాజరయి స్వామి వారీ అన్నప్రసాదం స్వీకరించారు.అన్నదాన కార్యక్రమం సామూహిక భక్తుల సహకారంతో జరిగింది.మొదటి కార్తీ సోమవారం కావడంతో ఆలయంను దీపాలు,పువ్వులతోఅలంకరించారు.దర్శించుకునేందుకు మహిళలు భక్తులు ఉదయం నుండి పెద్ద ఎత్తున తరలి వచ్చారు.ఆలయ అర్చకులు అభిషేకాలు. ప్రత్యేకపూజలు నిర్వహించారు.

# తెలంగాణ జాగృతి లోకి సీనియర్ ఉద్యమ కారుడు శీలం వీరేందేర్



కుత్బుల్లాపూర్ అక్టోబర్ 27 ( ప్రజా గొంతుక )మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమ కారుడు శీలం వీరేందర్ పార్టీలో సరైన గుర్తింపు లభించలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఉద్యమం చేసి రాష్ట్రం తెచ్చు కున్నామని,10ఏళ్ళ పాటు పార్టీ ప్రభుత్వం ఉన్న పార్టీలో పనిచేసినా చాలా మందికి సరయిన గుర్తింపు లేదు అన్నారు. అందుకేప్రజల కోసం ప్రజా శ్రేయస్సు కోసం జాగృతి జనం బాట మొదలెట్టిన కవితక్క ఆశయం సాధనలకు భాగం కావాలని కవితక్క ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతిలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి బీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, ఐటీ విభాగం అధ్యక్షులు, మహిళా విభాగం ఉపాధ్యక్షులు లలిత, లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు నరేందర్ యాదవ్ తెలంగాణ జాగృతి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట బిఎస్పీ అసెంబ్లీ అధ్యక్షులుగా చింత నవీన్




ప్రజా గొంతుక న్యూస్, (అక్టోబర్ 27)సూర్యాపేట: బహుజన్ సమాజ్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ నూతన కమిటీని బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంచాల శ్రీకాంత్ సూచనల మేరకు జిల్లా అధ్యక్షులు రాంబాబు , జిల్లా ఇంఛార్జీ స్టాలిన్ ల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సోమవారం నియమించారు. ఈ నూతన కమిటీలో బిఎస్పీ సూర్యాపేట అసెంబ్లీ అధ్యక్షులుగా చింత నవీన్ , ఉపాధ్యక్షులుగా గట్టు గోపి, ప్రధాన కార్యదర్శిగా బంటు సైదులు గౌడ్, కోశాధికారిగా ఉర్సు శైలజ, ఈసీ నెంబర్ గా దాసరి రాములు ఈసీ మెంబర్ గా బన్నీ లను నియమిస్తున్నట్లు ఇన్చార్జి స్టాలిన్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సూర్యాపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాలు , పట్టణంలో బహుజన్ సమాజ్ పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పిటిసిలుగా, ఎంపీటీసీలుగా, వార్డు మెంబర్లుగా సర్పంచులుగా బహుజన్ సమాజ్ పార్టీ నుంచి గెలిపించి బహుజన రాజ్యాధికార సాధన ధ్యేయంగా సూర్యాపేట నియోజకవర్గంలో బిఎస్పీ సత్తా చూపిస్తామని పేర్కొన్నారు.




# నవంబర్ 2న జరిగే సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

సిర్పంగి స్వామి వలిగొండ అక్టోబర్ 27 ప్రజా గొంతుక ప్రతినిధి నవంబర్ 2న జరిగే యువజన సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ వలిగొండ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి పిలుపునిచ్చారు సోమవారం మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సిపిఎం పార్టీ 35 సంవత్సరాల లోపు యువతి యువకుల మండల స్థాయి యువజన సమ్మేళనాన్ని నవంబర్ రెండవ తేదీన నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ సమ్మేళనానికి రాష్ట్ర నాయకత్వం హాజరవుతారని తెలిపారు కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే ఏటాకోటి ఉద్యోగాలు కల్పిస్తామని హామీలు ఇచ్చి ఉద్యోగాలు కల్పించకపోవడంతో పాటు ఉన్న ఉద్యోగాలను తొలగిస్తూ ప్రైవేట్ కార్పొరేట్ రంగాలను ప్రోత్సహిస్తూ నిరుద్యోగాన్ని సృష్టిస్తున్నారని అన్నారు ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గణపతి రెడ్డి మెరుగు వెంకటేశంకుర శ్రీనివాస్ శ్రీశైలం రెడ్డి బూడిద మనెమ్మ వేముల నాగరాజు వాకిటి వెంకటరెడ్డి స్వామి నరసింహ నగేష్ తదితరులు పాల్గొన్నారు

# జగద్గిరిగుట్ట డంపింగ్ యార్డ్ వల్ల

## ప్రజలకు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 27 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట హెచ్.ఎం.టి ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ వల్ల స్థానిక ప్రజలకు, వాహన దారులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ప్రతినిత్యం జగద్గిరిగుట్ట నుండి షాపూర్, గాజులరామారం వరకు వేలాది వాహనాలు తిరుగుతుంటాయి అలాగే చుట్టూ పక్కల బస్తీల్లో వేల కుటుంబాలు నివాసముంటున్నాయి.రోజు పలు బస్తుల్లోంచి చెత్త సేకరించిన వాహనాలు ఇక్కడకు వచ్చి చెత్తను డంప్ చేసే సమయంలో రాంకీ యాజమాన్యం మున్సిపల్ అధికారుల అశ్రద్ధ వల్ల నిత్యం అక్కడ ప్రజలు ట్రాఫిక్ ఇబ్బందులను ఎదుర్కోవడం సర్వసాదారణం అయిపోయింది.చెత్త సేకరణచేసిన వాహనదారులు రోడ్లపై చెత్తను వేసి వెళ్ళడం వల్ల స్థానికంగా విపరీతమైన వాసన , దోమల బెడద వల్ల స్థానిక ప్రజలకు డెంగ్యూ,మలేరియా లాంటి వైరల్ జ్వరాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది.ప్రజల సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డు నేడు ప్రజలకు గుదిబండలా మారిందని ప్రజలు వాపోతున్నారు.ఎవరైనా మర్చిపోయి రోడ్డు పైన చెత్త వేస్తే ఫైన్ వేసే అధికారులు ఇప్పుడు చెత్త సేకరణ వాహనాలు రాంగ్ రూట్లో ఆపిన చెత్తను రోడ్లపై వేసినా ప్రజలకు ఇబ్బందులు కలిగించిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దేనికి సంకేతమని విమర్శించారు.ఇకనైనా అధికారులు, యాజమాన్యం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు ప్రవీణ్ కోరారు.



# కొత్తగూడెం ఏరియాలో ఘనంగా

## విజిలెన్స్ అవగాహన వారోత్సవాల ప్రారంభం




ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 27 / కొత్తగూడెం : సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని జనరల్ మేనేజర్ (జిఎం) కార్యాలయంలో సోమవారం విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఆదేశాల మేరకు 'సంస్థలో పారదర్శకత, జవాబుదారీతనం మరియు సత్ప్రవర్తన పెంపొందించుట' అనే లక్ష్యంతో దేశవ్యాప్తంగా నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమాలు సింగరేణి సంస్థలో అక్టోబర్ 27 నుంచి నవంబర్ 02 వరకు జరగనున్నాయి.కొత్తగూడెం ఏరియాలో జరిగిన ఈ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సింగరేణి ఉద్యోగులందరూ నీతి, నిజాయితీ మరియు నిబద్ధతతో పని చేయాలని పిలుపునిచ్చారు. సింగరేణిలో ఐటి ఆధారిత సిస్టమ్స్ ద్వారా అవినీతికి తావులేకుండా నిర్మూలించడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. కొత్తగూడెం ఏరియాలోని ప్రతి ఒక్కరూ లాలూచీ పడకుండా, కచ్చితమైన నియమ నిబంధనలు పాటిస్తూ అవినీతి నిర్మూలనకు కృషి చేయాలని, తద్వారా సంస్థ పురోభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ప్రతి ఫైల్‌ను కూడా అలసత్వంతో ఆలస్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కొత్తగూడెం ఏరియాను అవినీతి రహిత ఏరియాగా తీర్చిదిద్దడానికి అందరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.ప్రతి సంస్థకు ఉత్పత్తి, లాభాలు, భద్రత, సంక్షేమంతో పాటు సంస్థలో ఎటువంటి అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించడం అత్యంత ముఖ్యమని, అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని షాలేం రాజు పేర్కొన్నారు. ఈ సంవత్సరం విజిలెన్స్ అవగాహన వారోత్సవాల నినాదం "జాగరూకత : మా భాగస్వామ్య బాధ్యత" అని ఆయన వెల్లడించారు.ఈ సందర్భంగా డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు ఉద్యోగులందరిచే అవినీతి నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు. అదే విధంగా కొత్తగూడెం ఏరియాలోని అన్ని గనులు మరియు డిపార్ట్‌మెంట్లలో కూడా ఆయా గనుల మేనేజర్లు మరియు అధిపతులు ఉద్యోగులందరిచే అవినీతి నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు ఏఐటియుసి యూనియన్ ప్రతినిధి ఉమాయిన్, ఐఎన్‌టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, ఇతర విబాగల అధిపతులు, అధికారులు మరియు జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని

## ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండదు కడియం శ్రీహరిప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు 41 కిలోలకే జోకాలి, అంతకంటే ఎక్కువ జోకితే చర్యలు తప్పవని హెచ్చరించారు.రైతులు వడ్లను బాగా ఆరబోసి పంపించాలన్నారు. వర్షం వస్తే కవర్స్‌తో కప్పి తడవకుండా జాగ్రత్త పడాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.2,339, దొడ్డ రకానికి రూ.2,369తోపాటు సన్నాలకు రూ.500 బోనస్ అందజేస్తోందని తెలిపారు. అమ్మిన ధాన్యానికి బోనస్‌తో కలిపి రైతుల ఖాతాల్లోనే డబ్బు జమ అవుతుందని చెప్పారు.కార్యక్రమంలో డీఎం సివిల్ సప్లై మహేందర్, డిఆర్డిఓ మేన శ్రీను, ఎమ్మార్వో సదానందం, ఎంపీడీవో అనిల్‌కుమార్, పిఎసిఎస్ డైరెక్టర్ బొడ్డు లెనిన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్రపు ప్రసాద్, మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి శరత్ తదితరులు పాల్గొన్నారు.....




# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 27 ( ప్రజా గొంతుక ) జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలుపించేందుకు సోమవారం కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామితో కలిసి జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని షేక్ పేట్ ప్రచారంలో పాల్గోన్నారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి జరుగుతున్న ప్రజా పాలన విధానాన్ని చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు అనునిత్యం తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయి అని మండిపడ్డారు.జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ పై అసత్యాలను అంటకట్టి గెలువాలని చూడటం వారి భ్రమ మాత్రమే అన్నారు.చిన్న శ్రీశైలం యాదవ్ తో సహాయం కోరిన వారే అసత్యాన్ని ప్రచురించడం చాలా బాధాకరం అన్నారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ గెలుపై నియోజకవర్గం ప్రజలు గట్టి నమ్మకంతో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవుల రాజిరెడ్డి, రవీందర్ రెడ్డి, నర్సింహా రావు లతో పాటు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అస్తవ్యస్తంగా ఉన్న భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చాలి

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 27 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ సీపీఎమ్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ ఆధ్వర్యంలోజలమండలి జనరల్ మేనేజర్ కార్యాలయం ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం అందజేసిన సిపిఎం నాయకులు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ... సూరారం డివిజన్లో షాపూర్ నగర్ సంజయ్ గాంధీ నగర్ లలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని పూర్తిగామట్టితో నిండిపోయిన భూగర్భ డ్రైనేజీ పైపులలో వ్యర్థాలను వెంటనే తొలగించాలని మ్యాన్ హోల్స్ పైకప్పులు పూర్తిగా జామ్ అయిపోయి మట్టి తీయటానికి కూడా ఇబ్బందులు అవుతున్నాయని కంప్లైంట్ ఇచ్చిన ప్రతిసారి వచ్చి తూతూ మంత్రంగా అప్పటివరకు సమస్యను పరిష్కారం చేసి వెళ్లడం జరుగుతుందని వెంటనే మళ్ళీ రెండు మూడు రోజుల తర్వాత అదే పరిస్థితి వచ్చి మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుందని గతంలో కూడా జలమండలి జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అయినా ఇప్పటివరకు సమస్యను పరిష్కారం చేయలేదని చాలా రోజులు మాన్యువల్స్ దగ్గర మురుగునీరు నిలువ అవ్వటం వలన భూగర్భ జలాలు కూడా కలుషితమై బోరు నీళ్లలో మురుగునీరు ఆనవాళ్లు కనబడుతున్నాయని ఇప్పటికే జీడిమెట్ల ప్రాంతంలో భూగర్భ జలాలు మొత్తం పారిశ్రామిక వ్యర్థ జలాల వలన కలుషితం అయిపోయయని అన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచి ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పసుల అంజయ్య స్థానిక వాస్తవ్యులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# నవంబర్ 1న ఛలో హైదరాబాద్ బెజ్జెంకి సతీష్




జగిత్యాల జిల్లా అక్టోబర్ 27 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలో మండల కన్వినర్ ముప్పారపు రామస్వామి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ హాజరై మాట్లాడుతూసుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సి జె ఐ గవాయి మీద జరిగిన దాడిని ఖండిస్తూఈ రోజు మల్యాల మండల కేంద్రం లో గవాయి మీద ముమ్మాటికీ కావాలని జరిగిన దాడి ఇది యావత్తు న్యాయ వ్యవస్థ దళిత సమాజంపై జరిగిన దాడిగా భావించబడుతుంది అని అన్నారు, ఇదే తరహా లో రెండు రోజుల ముందు జార్కండ్ కోర్ట్ లో ప్రధాన న్యాయమూర్తి పైకి మాట్లాడినందుకు అతనిపై వెంటనే కేస్ పెట్టారు, ఇక్కడ అంతకన్న ఉన్నత స్థాయి సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి ఎస్సి అయినందుకు కేస్ కాలేదు అని అన్నారు తక్షణమే కేంద్ర ప్రభుత్వం రాకేష్ కిషోర్ అరెస్టు చేయాలని నవంబర్ 1న హైదరాబాద్ లో జరిగే నిరసన ప్రదర్శనకు మల్యాల మండలంలోని ప్రతి గ్రామాల నుంచి బస్సులను ఏర్పాటు చేసుకొని హైదరాబాద్ తరలివచ్చి ర్యాలీని విజయవంతం చేయాలి కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో కో కన్వినర్ ముప్పారపు అశోక్, బెజ్జంకి బుజ్జన్న అంబేద్కర్ సంఘ మండల్ అధ్యక్షులు, బల్కం మల్లేష్ యాదవ్, సుంకపాక టైటస్, గజ్జెల రాజు చిర్ర రాజనర్సయ్య, అరెల్లి నర్సయ్య, కొత్తూరి లక్ష్మిరాజు, కొత్తూరి నాంపల్లి, అరెల్లి శ్యామల, చిర్ర లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# రేవంత్ రెడ్డి.. ఆటో డ్రైవర్లు అంటే ఎందుకు అంత చిన్న చూపు : బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగు నాయక్

ముఖ్యమంత్రి, మంత్రులు వాటాల కోసం తన్నుకుంటున్నారు. ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :– రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్ల పరిస్థితి పూర్తి అధ్వానంగా తయారైందని బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగు నాయక్ విమర్శించారు.అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా ఆటో కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీనీ రేవంత్ రెడ్డి అమలు చేయలేదని మండిపడ్డారు. ఆటో కార్మికులకు బాకీ పడిన రూ.24 వేలు ఎంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడిస్తేనే హామీని నెరవేరుస్తారని చెప్పారు. తన గ్రామం బక్కహేమల తండా నుంచి నూతనకల్ మండల కేంద్రం వరకు బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగు నాయక్ ఆటోలో ప్రయాణించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు ఆందోళనలో ఉన్నారు. రైతులు, చిరు ఉద్యోగులు, మహిళలు, ఆటో డ్రైవర్లు కావచ్చు.. అందరూ ఆవేదనలో ఉన్నారు. ఆటో డ్రైవర్ల పరిస్థితి మరీ ఆందోళనకరంగా ఉంది. పేరుకి ఉచిత బస్సు అన్నారు, మహిళలకు ఫ్రీ అన్నారు. మొగోళ్ళకి డబల్ టికెట్ కొడుతున్నారు. టికెట్ రేట్లు పెంచి కుటుంబం మీద భారం వేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఐదుసార్లు బస్ చార్జీలు పెంచింది. రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారంలో హైదరాబాద్‌కి వచ్చి సినిమా నటులకంటే ఎక్కువ యాక్టింగ్ చేశారు. చిక్కడపల్లి సెంట్రల్ లైబ్రరీలో మెట్ల మీద కూర్చొని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మొదటి ఏడాది 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశారు. నిరుద్యోగులను వాడుకొని ఓట్లు, డబ్బులు తీసుకొని.. నిరుద్యోగ యువతీ యువకులను వదిలేశారు. నాడు రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చి ఇదే యూసఫ్‌గూడా జూబ్లీహిల్స్‌లో ఆటో ఎక్కి ఆటో కార్మికులకు అరచేతిలో వైకుంఠం చూపించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.12 వేలు ఇస్తామని చెప్పారు. ఆటోనగర్, ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. ఆటోనగర్ అసలే లేదు. ప్రమాద బీమా రూ.10 లక్షలకు పెంచుతామని పత్తా లేదు. ఇస్తామన్న రూ.12 వేలకి దిక్కు లేదు. రాష్ట్రంలో ఉన్న 5 నుంచి 6 లక్షల ఆటోలకు కాంగ్రెస్ పార్టీ ఒక్కొక్క ఆటోకు రూ.24 వేలు బాకీ పడింది. ఆ మొత్తాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు వాటాల కోసం తన్నుకుంటున్నారు. వాటికోసం పైసలు ఉన్నాయి. కానీ ఆటో కార్మికులకు నెలకు రూ.1000 ఇవ్వడానికి లేవా..?. రేవంత్ రెడ్డి నెల నెల మూటలు మోస్తూ ఢిల్లీకి కప్పం కడుతున్నాడు. ఆటో డ్రైవర్లు అంటే ఎందుకు అంత చిన్న చూపు. లక్ష కోట్లతో మూసీ సుందరీకరణ చేస్తున్నాం, లక్ష కోట్లతో ఫోర్త్ సిటీ నిర్మిస్తానంటున్నావు. కానీ ఆటో డ్రైవర్లకు నెలకు రూ.1000 ఇవ్వలేవా రేవంత్ రెడ్డి...?. రాహుల్ గాంధీ.. ఓట్ల కోసం ఆటో ఎక్కి తిరిగావు. ఇప్పుడు ఆటో కార్మికుల కష్టాలు పట్టవా?. మరోసారి రాహుల్ గాంధీ హైదరాబాద్ వస్తే శంషాబాద్‌లో ఆటోలతో నిరసన తెలుపుతాం. రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆటో కార్మికుల బాధ తెలవాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఆటోల నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. వెంటనే బాకీ పడ్డ రూ.24 వేలు ప్రతి ఆటో డ్రైవర్‌కి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. మొత్తం ఆటో కార్మికులకు రెండేండ్ల బాకీ చెల్లించినా రూ.1500 కోట్లు అవుతుంది.రూ.3 లక్షలు ఫీజు పెంచితే మద్యం టెండర్లపై రూ.3 వేల కోట్లు ప్రభుత్వానికి వచ్చాయి. అందులో నుంచి రూ.1500 కోట్లు ఆటో కార్మికులకు ఇచ్చి వారిని కాపాడాలని డిమాండ్ చేస్తున్నాం. ఇప్పటివరకు 161 మంది ఆటో కార్మికులు చనిపోయారు. ఆ కుటుంబాలు రోడ్డున పడ్డాయి. చనిపోయిన ఆటో డ్రైవర్ కుటుంబానికి ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున ఇవ్వాలి. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తాం. ఆటో కార్మికులు ఎవరూ చనిపోవద్దని విజ్ఞప్తి చేస్తున్నా. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. తప్పకుండా మిమ్మల్ని కాపాడుకుంటాం. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఆటో కార్మికులు ఎక్కడ ఉన్నా కాంగ్రెస్‌ని ఓడించేలా పనిచేయండి. ప్రతి ఆటో అన్న రెండు ఫోన్లు చేసి మీ బంధుమిత్రులకు జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్‌కి ఓటు వేయాలని చెప్పండి. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఓడిపోతే కనీసం రేవంత్ రెడ్డికి బుద్ధి వస్తుంది. ఆటో కార్మికులకు ఇస్తానన్న హామీలు నెరవేరుస్తాడు. రేవంత్ రెడ్డి గురువు ఆంధ్రప్రదేశ్‌లో ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు ఇస్తున్నారు. రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లందరికీ బీఆర్ఎస్ పార్టీ మద్దతుగా ఉంది. అసెంబ్లీలో ఆటో డ్రైవర్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసి అసెంబ్లీని స్తంభింపజేస్తాం. కేసీఆర్ మళ్లీ వస్తారు. ఆటో డ్రైవర్ల కష్టాలు తీరుస్తారు.' అని బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగు నాయక్ అన్నారు.



# సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ అవార్డును అందుకున్న అంబాల ప్రభాకర్ (ప్రభు)

ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు శనివారం తమిళనాడు రాష్ట్రంలోని హొసూర్ నగరంలో ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ నుండి సామాజిక సేవారంగంలో జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల ప్రభాకర్ (ప్రభు) తమిళనాడు, కర్ణాటక, యూనివర్సిటీ ప్రముఖుల చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ వ అవార్డు ను అందుకున్నారు. ఈ సందర్భంగా అంబాల ప్రభాకర్ (ప్రభు) మాట్లాడుతూ సామాజిక ఉద్యమాలే కాకుండా సామాజిక సేవ కార్యక్రమాల ద్వారా నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వ గురుకులాలలో, సంక్షేమ హాస్టల్లో, ప్రైవేటు విద్యా సంస్థలలో వేలాది మంది విద్యార్థులకు ఉచిత విద్యను విద్యను అందేలా కృషి , రెండు దశాబ్దాలుగా కుల మత భేద తేడా లేకుండా ని వర్గాల వర్గాల ప్రజలు తనకు తోచిన సహాయాన్ని అందిస్తూ ఎంతోమంది వృద్ధులు వితంతులు నిరుపేదలకు అండగా ఉంటూ, హిందూ ముస్లిం క్రిస్టియన్ తేడా లేకుండా వారి వారి పండుగలకు నూతన దుస్తులు అందజేసి వారి కుటుంబాలకు పెద్ద పెద్దకొడుకులా నిలిచాడన్నారు. అదేవిధంగా నిరుపేదలు అనారోగ్యానికి గురి అయితే నాటి తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ మంత్రులు ఈటల రాజేందర్ హరీష్ రావు ల సాహంతో సుమారు మూడు కోట్ల విలువగల ఎల్ఓసిలు ఇప్పించి ఎందరో నిరుపేద బిడ్డలకు ప్రాణం పోసి బ్రతికించానని తెలిపారు.సామాజిక దండోరా, ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పనిచేశానని, , తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం తనకు ఉన్న డప్పు కళ ద్వారా నెత్తికి తలపాక చుట్టి, దోతి కట్టి, గజ్జ కట్టి డప్పు పట్టి ధర్వేస్తూ తన బాధ్యతను చాటి తెలంగాణ భాగస్వామ్యం అయ్యానని సగర్వంగా తెలిపారు. అదేవిధంగా దశాబ్ద కాలంగా స్వేరోస్, మోత్కూరు యాదయ్య స్థాపించిన తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (టీజీపిఏ) పనిచేస్తూ విద్యార్థుల కు నాణ్యమైన విద్య తో పాటు మౌలిక సదుపాయాలు, నాణ్యమైన భోజనం, నాణ్యమైన వైద్య సౌకర్యాల కోసం నిరంతరం పాటు పడుతున్నానని పేర్కొన్నారు. కరోనా సమయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లాక్ డౌన్ చేయడంతో వందలాదిమంది నిరుపేదలు ఉపాధి లేకుండా పోవడంతో ఆకలితో అలమటిస్తున్న వారికి అండగా నిలిచి నిత్యవసర వస్తువులను కోవిడ్ కిట్లను అందజేయడమే కాకుండా భయాందోళనలో నిరుపేదలకు ధైర్యాన్ని నింపుతూ కోవిడ్ బారిన పడిన వారిని రాజకీయ నాయకులతో అధికారులతో మాట్లాడి ప్రత్యేకమైన చికిత్స చేయించి బ్రతికించానని అన్నారు.సామాజిక సేవ చేయడం ద్వారా తనకి వ్యక్తిగతంగా నష్టాలు జరిగినప్పటికీ కృంగిపోకుండా ఆపదలో వచ్చిన వారికి అండగా నిలుస్తూ వారి కుటుంబ సభ్యులుగా సేవలు చేయడం వల్ల ఎంతో తృప్తినిస్తుందని తెలిపారు. సామాజిక సేవా రంగంలో డాక్టరేట్ అవార్డు రావడం గర్వంగా ఉందని తెలుపుతూ ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. ప్రజలు తమ స్వార్థాన్ని వీడి సేవాభావాన్ని అలవాటు చేసుకుని ఆపదలో ఉన్న వారికి అండగా నిలవాలని కోరారు.నాకు ఈ డాక్టరేట్ అవార్డుకు ప్రోత్సహించిన చంద్రం గారికి నా ప్రత్యేకమైన కృతజ్ఞతలు. ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ నుండి సామాజిక సేవారంగంలో జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల ప్రభాకర్ (ప్రభు) తమిళనాడు, కర్ణాటక, ప్రముఖుల చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ వ అవార్డు ను అందుకున్నారు. ఈ సందర్భంగా అంబాల ప్రభాకర్ (ప్రభు) మాట్లాడుతూ సామాజిక ఉద్యమాలే కాకుండా సామాజిక సేవ కార్యక్రమాలు నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వ గురుకులాలలో, సంక్షేమ హాస్టల్లో, ప్రైవేటు విద్యా సంస్థలలో వేలాది మంది విద్యార్థులకు ఉచిత విద్యను విద్యను అందేలా కృషి ,రెండు దశాబ్దాలుగా కుల మత భేద వర్గాల ప్రజలు అనకుండా తనకు తోచిన సహాయాన్ని అందిస్తూ ఎంతోమంది వృద్ధులు వితంతులు నిరుపేదలకు అండగా ఉంటూ, హిందూ ముస్లిం క్రిస్టియన్ తేడా లేకుండా వారి వారి పండుగలకు దుస్తులు అందజేసి వారి కుటుంబాలకు కొత్త పెద్దకొడుకుగా నిలిచాడన్నారు. అదేవిధంగా నిరుపేదలు అనారోగ్యానికి గురి అయితే నాటి తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ మంత్రులు ఈటల రాజేందర్ హరీష్ రావు ల సాహంతో సుమారు మూడు కోట్ల విలువగల ఎల్ఓసిలు ఇప్పించి ఎందరో నిరుపేద బిడ్డలకు ప్రాణం పోసి బ్రతికించానని తెలిపారు.సామాజిక దండోరా, ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పనిచేశానని, , తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం తనకు ఉన్న డప్పు కళ ద్వారా నెత్తికి తలపాక చుట్టి, దోతి కట్టి, గజ్జ కట్టి డప్పు పట్టి ధర్వేస్తూ తన బాధ్యతను చాటి తెలంగాణ భాగస్వామ్యం అయ్యానని సగర్వంగా తెలిపారు. అదేవిధంగా దశాబ్ద కాలంగా స్వేరోస్, తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (టీజీపిఏ) లో పనిచేస్తూ విద్యార్థుల కు నాణ్యమైన విద్య తో పాటు మౌలిక సదుపాయాలు, నాణ్యమైన భోజనం, నాణ్యమైన వైద్య సౌకర్యాల కోసం నిరంతరం పాటు పడుతున్నానని పేర్కొన్నారు. కరోనా సమయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లాక్ డౌన్ చేయడంతో వందలాదిమంది నిరుపేదలు ఉపాధి లేకుండా పోవడంతో ఆకలితో అలమటిస్తున్న వారికి అండగా నిలిచి నిత్యవసర వస్తువులను అందజేయడమే కాకుండా భయాందోళనలో నిరుపేదలకు ధైర్యాన్ని నింపుతూ కోవిడ్ బారిన పడిన వారిని రాజకీయ నాయకులతో అధికారులతో మాట్లాడి ప్రత్యేకమైన ఉచిత చికిత్స చేయించి బ్రతికించారని అన్నారు.సామాజిక సేవ చేయడం ద్వారా తనకి వ్యక్తిగతంగా నష్టాలు జరిగినప్పటికీ కృంగిపోకుండా ఆపదలో వచ్చిన వారికి అండగా నిలుస్తూ వారి కుటుంబ సభ్యులుగా సేవలు చేయడం వల్ల ఎంతో తృప్తినిస్తుందని తెలిపారు. సామాజిక సేవా రంగంలో డాక్టరేట్ అవార్డు రావడం గర్వంగా ఉందని తెలుపుతూ ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. ప్రజలు తమ స్వార్థాన్ని వీడి సేవాభావాన్ని అలవాటు చేసుకుని ఆపదలో ఉన్న వారికి అండగా నిలవాలని కోరారు.నాకు ఈ డాక్టరేట్ అవార్డుకు ప్రోత్సహించిన చంద్రం గారికి నా ప్రత్యేకమైన కృతజ్ఞతలు. ఈ డాక్టరేట్ అవార్డును పేదలకు అంకితమే ఇస్తున్నానని తెలియజేశారు



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం28అక్టోబర్2025



## రావిరాల శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ టెంపుల్ నూతన పాలకవర్గం

ఆలయ కమిటీలోనూ అన్ని వర్గాలకు అవకాశం: కెఎల్ఆర్ కొలువుదీరిన రావిర్యాల శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ గుడి పాలక వర్గం ఆలయ విశిష్టత, అభివృద్ధి పెరిగేలా చూడాలి: కిచ్చెన్న (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 27:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని రావిరాల ఎల్లమ్మ తల్లి ఆలయంలో కెఎల్ఆర్ మాట్లాడుతూ...సామాజిక ధృక్పథంతో అన్ని వర్గాల వారికి ఆలయ కమిటీలో ప్రాధాన్యత కల్పించామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాల శ్రీ సూర్యగిరి ఎల్లమ్మతల్లి ఆలయ కమిటీ పాలకవర్గం ఇవాళ కొలువుదీరింది. గుడి శాశ్వత ఛైర్మన్ రెడ్డిగళ్ల రత్నం సహా ఆరుగురు కమిటి సభ్యులు గొనేమోని బాలరాజ్, తొండేటి గోవర్ధన్ రెడ్డి, పటోళ్ల అర్జున్, ఎరుకల శ్రీలత, మద్దుల చంద్రశేఖర్ రెడ్డి, కొటగళ్ల పల్లవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేఎల్ఆర్... పాలకవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేవాలయానికి మంచి పేరు, అభివృద్ధి, ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. నిజాయితీ, ధైవభక్తితో పని చేసి ప్రతీ భక్తుడికి ఇబ్బందులు లేకుండా అమ్మవారి దర్శనభాగ్యం కలిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మోహన్ రావు, దేవాదాయశాఖ అధికారి ప్రణీత్ సహా డైరెక్టర్ల కుటుంబసభ్యులు, కాంగ్రెస్ నేతలు అధిక సంఖ్యలో పాల్గొని సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు తీసుకున్నారు.

## నేడు హుజురాబాద్ కి కేటీఆర్ రాక తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట ప్రతినిధి/ రాజు/ కార్యకర్తలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలి హుజురాబాద్ మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన వర్షిత అనే అమ్మాయి వంగర గురుకుల హాస్టల్ లో ఆత్మహత్య చేసుకున్నందున వర్షిత కుటుంబాన్ని పరామర్శించడానికి మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకి భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రానున్నారని,హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈ పరామర్శకు హుజురాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనాలని కోరడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ తెలిపారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖకు మంత్రిని ఏర్పాటు చేయకుండా విద్యా వ్యవస్థ పై నిమ్మకు నిరతనట్లుగా వ్యవహరిస్తున్నారని, కనీసం ఇప్పటివరకు ఆ విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించకపోవడం చాలా బాధాకరమని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాలను గాలికి వదిలేసి గురుకులాల్లో చదివే అనేకమంది విద్యార్థుల మరణాలకు కారణమవుతున్న ఈ ప్రభుత్వాన్ని ఎండ కట్టే రోజు వస్తుందని, ఈ సందర్భంగా తెలియజేస్తున్నానని బండ శ్రీనివాస్ తెలిపారు.

## రైతులు పండించిన వారిధాన్యాలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 27:తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు అక్క మొల్ల మైసయ్య రైతులు ఆరు కాలం కష్టపడి వరి ధాన్యం దళారులచేతులకు పోకుంట రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని మైసయ్య యాదవ్ ప్రభుత్వాన్ని కోరారుతెలంగాణ రాష్ట్రంలో మెదక్ జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన గాని సరైన అమ్మాయిలను పెట్టివెంటన కేంద్రాల వద్ద ఉన్న వడ్లు నిల్వ లేకుండా కొనుగోలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి వసాయశా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారికి రాష్ట్రంలో అన్ని జిల్లాల కలెక్టర్లకు అధికారులకు వానకాల పండిన వరి ధాన్యము రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన పంటదళారులచేతులకు పోకుంటఅప్రమత్తం అధికారులు కు ఆదేశాలిచ్ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తడిసి ముద్దైన ఒక గింజ వదలకుండా రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని మైసయ్య యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పోయిన ఆసంగిపంటకువరి ధాన్యానికి సన్నబడ్లకుబోనస్ఇస్తామన్న ప్రభుత్వం ఇప్పటివరకు బోనస్ ఇవ్వకపోవడం చాలా బాధాకరమని రైతుల తరఫున సంఘం తరఫున మరోసారి ప్రభుత్వానికి గుర్తు చేయడం జరిగింది యాసంగిపంటబోనస్ వానకాలంపం బోనస్ సన్నబడ్లక దొడ్డుబట్లక బోనస్ చెల్లించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు గారిని తెలంగాణ రైతుల పక్షాన తెలంగాణ రైతు రక్షణ సమితి సంఘం పక్షాన మైసయ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు సకాలంలో రైతులకు అందించాలని మరోసారి ప్రభుత్వానికి గుర్తుచేయడం జరిగింది.



## ధర్మపురి అధ్యాపకుడిని వరించిన 'అబ్దుల్ కలాంజాతీయప్రతిభఅవార్డు

జగిత్యాల జిల్లా అక్టోబర్ 27 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణానికి చెందిన డా.ఓర్సు రాయలింగు తెలుగు అధ్యాపకులుగా పెద్దపల్లి జిల్లా మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలుర)లో బోధన చేస్తున్నారు. ఈయనకు తెలుగు సాహిత్య,భాష,సృజనాత్మక,విద్యారంగంలో విశేషమైన ప్రతిభ కనపరుస్తున్నందుకుగాను డా.ఏ.పి.జె.అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభ అవార్డు 2025 లభించింది. తెలంగాణ నుంచి ఈ అవార్డుకు ఎంపికైన మొదటి కవి,రచయిత,విద్యారంగ సేవకుడిగా గుర్తించారు. కలాం జయంతిని పురస్కరించుకొని ఈ అవార్డ్ సదరన్ ప్రయివేట్ లెక్చరర్స్ మరియు టీచర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గుంటూరులోని రెవెన్యూ కల్యాణ మండపంలో ఈ నెల 26న ప్రముఖ మాజీ ఎమ్మెల్సీ కేఎస్.లక్ష్మణ్ రావు చేతుల మీదుగా అందుకున్నారని కలాం అవార్డు కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు,చైర్మన్ డా.పి.నాగయ్య తెలిపారు. ఈ అవార్డు రావడంపట్ల డా.ఓర్సు రాయలింగు మాట్లాడుతూ అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభ అవార్డు నాకు రావడం ఎంతో గర్వంగా ఉన్నదని,నా సేవ కార్యక్రమాలు గుర్తించి ఈ పురస్కారం లభించడం ఆనందంగా ఉన్నదని తెలిపారు. అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభ అవార్డ్ రావడం పట్ల పలువురు మిత్రులు,సహా అధ్యాపకులు అభినందించారు.

## బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెనుమల్ల రామకృష్ణ రెడ్డిఆధ్వర్యంలోరాస్తారోకో







వెంకటాపురం అక్టోబర్ (27) ప్రజా గొంతుక ప్రతినిధి సతీష్ : ములుగు జిల్లా వాజేడు నుండి భద్రాచలం వరకు ప్రధాన రహదారి గోతులు పడి దెబ్బతిన్న కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం వాజేడు మండలంలోని మురుమూరులో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో ఆందోళన చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు రేగ కాంతారావు పిలుపు మేరకు వాజేడు మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు పెనుమల్ల రామకృష్ణారెడ్డి నేతృత్వంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గతంలో వాజేడు నుండి భద్రాచలం వెళ్లేందుకు రెండు మూడు గంటల సమయం పట్టేదని, కాని ఇప్పుడు ఆరు ఏడు గంటలు పడుతోందని అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత నియోజకవర్గానికి ఎలాంటి అభివృద్ధి తీసుకురాలేదని విమర్శించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ అభివృద్ధి కనిపించడం లేదని, సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల కంటే ఢిల్లీ పెద్దల సేవలకే ప్రాధాన్యం ఇస్తున్నారని వ్యాఖ్యానించారు. వాజేడు– భద్రాచలం రహదారి మరమ్మత్తులు తక్షణం చేపట్టకపోతే బిఆర్ఎస్ మరిన్ని ఆందోళనలు చేపడుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు "సీఎం డౌన్ డౌన్" అంటూ నినాదాలు చేశారు. అనంతరం పోలీసులు మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి సహా కార్యకర్తలను అరెస్టు చేశారు.




## కంది సూర్యనారాయణ సుగుణ దంపతులకు జీవన సాఫల్యపురస్కారం

నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:27 ధన్వంతరి పరివార్ తెలంగాణ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో ధన్వంతరి జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజ సేవలో బాగంగా వైద్య రంగ అభివృద్ధిలో జిల్లా కేంద్రానికి చెందిన కంది సూర్యనారాయణ చేస్తున్న వైద్య రంగ, సామాజిక సేవలకు గుర్తింపుగా కంది సూర్యనారాయణ%–% సుగుణ దంపతులను చత్తీస్‌గౌడ్ వైశాలి ఎమ్మెల్యే రి కేస్ సెన్, ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి సంస్థ చైర్మన్ రుద్రకోటి సదాశివంల ఆద్వర్యంలో సన్మానించి వారికి జీవన సాఫల్య పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ ఎం బాగయ్య, అసల్క ర్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ అభయ్ శ్రీరామ్, ధన్వంతరి పరివారం బృందం, దుగ్యాల అశోక్, దుగ్యాల ప్రేమ్ నాథ్, నేలపట్ల చంద్రశేఖర్, కంది హనుమాన్ ప్రసాద్, కపిల్ ప్రసాద్,సాయి తేజ, మంజుల, కవిత, ఉల్లాస్ పాల్గొన్నారు.

## నూతనంగా ల్యాండ్రీ షాప్ ప్రారంభోత్సవం చేసిన పబ్బ మహేష్ గుప్త.





శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 27: మెదక్ జిల్లా.శివంపేట మండలం, ఉసిరికపల్లి గ్రామం లో చాకలి యాదగిరి నూతనంగా నిర్మించిన ఐరన్( ల్యాండ్రి) షాప్ ప్రారంభించిన ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త, అలాగే వారి సొంత నిధుల నుండి 5,000 వేల రూపాయలు తన అవసరాల నిమిత్తం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కృష్ణా రావ్, బి సి సెల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ జనార్ధన్ రెడ్డి, నర్సింహ రెడ్డి,ధర్మేందర్ రెడ్డి, శ్యామ్ సుందర్ రావ్, యూత్ ప్రెసిడెంట్ జయంత్ కుమార్,నర్సింహా రెడ్డి,చాకలి గోపాల్,కృష్ణా,శ్రీహరి,రాజు,నవీన్, నిరుడి కృష్ణా,మన్నే సత్తి,సాదుల అశోక్,ప్రసాద్ గౌడ్,నల్ల బాలరాజు,పోతారాజ్ నరేందర్, సురేందర్,భాను వడ్ల,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## సుప్రీం కోర్టు సీజేఐ గవాయిపై దాడిని ఖండించిన ఎమ్మార్పీఎస్ నేతలు

రాకేష్ కిషోర్‌ను వెంటనే అరెస్ట్ చేయాలంటూ డిమాండ్ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయి పైన జరిగిన దాడిని ఖండిస్తూ ధర్మసాగర్ మండల కేంద్రంలో సోమవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల కీలక కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎంఎస్పీ హనుమకొండ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ అధ్యక్షత వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా హనుమకొండ జిల్లా ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి కందుకూరి సోమన్న మాదిగ మరియు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు బండారి సురేందర్ మాదిగ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి మీద జరిగిన దాడి న్యాయ వ్యవస్థ, ప్రజాస్వామ్య వ్యవస్థ, దళిత సమాజంపై నేరుగా జరిగిన దాడి అని పేర్కొన్నారు. దాడి చేసిన రాకేష్ కిషోర్‌ను తక్షణమే అరెస్ట్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే నవంబర్ 1న హైదరాబాద్‌లో జరగనున్న దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని, ధర్మసాగర్ మండలంలోని ప్రతి గ్రామం నుండి బస్సులను ఏర్పాటు చేసి భారీగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు సింగారపు పవన్ మాదిగ, వీహెచ్పీఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల సహాయ కార్యదర్శి మట్టెడ బాలస్వామి, ఎంఎస్పీ నాయకులు పోలుమారి బాబు, చిలుక రాజు, చింత తిలక్, గాదె భాస్కర్ తదితరులు పాల్గొన్నారు...







## నూతన ట్రాక్టర్ ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసిన ఏ కే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది...

కట్టెబోయిన అనిల్ కుమార్నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:27నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన యువ రైతు చెవుల సత్యనారాయణ యాదవ్ యొక్క నూతన ట్రాక్టర్ ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసి, వాహనాన్నీ నడిపి, నూతన వాహనం ద్వారా వారి ఇంట్లో ఆ భగవంతుడి ఆశీస్సులతో పాడి పంటలు సమృద్ధిగా అభివృద్ధి చెందాలని శు భాకాంక్షలు తెలియజేసిన ఏ కే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ ఈ కార్యక్రమంలో లింగంపల్లి సర్పంచ్ కాంటెస్టడ్ కాండిడేట్ రాగం శ్రీను యాదవ్, సీనియర్ నాయకులు కోట అంజి యాదవ్, బిసి సంఘం నాయకులు గంగుల అంజి యాదవ్,యూత్ నాయకులు చేగొండి రవి,రాగం కోటేష్,కట్టెబోయిన సందీప్, కట్టెబోయిన రాజయ్య, బోరిగొర్ల వెంకటయ్య, మన్నెం కోటి, శేఖర్ గౌడ్, మోకారాల అనిల్ తదితరులు పాల్గొన్నారు



# బిఆర్ఎస్ నాయకులు. జర మీ డ్రామాలు ఆపండి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/27 అశ్వాపురం మండలం సోషల్ మీడియా అడ్డుపెట్టుకుని గంటకొక్క అర్థంపర్థం లేని పోస్టులు పెడుతూ మీరు చేస్తున్న డ్రామాలు ప్రజలు గమనిస్తున్నారు. మీరు పెట్టే పోస్టులు చూసి నవ్వుకుంటున్నారు. మీరు దిగిపోయే నాడు నియోజకవర్గంలో రోడ్ల దుస్తితి ఎలా ఉందో ప్రజలకు గుర్తులేదనుకోవడం మీ అవివేకం. ఈ నాడు మీరు చేసే సెల్ఫీ సెట్టింగులు మీ సెల్ఫ్ గోల్ కాబోతుంది. దొంగే దొంగా అన్నట్టు ఉంది మీరు చేసే హడావుడి చూస్తుంటే.. మాజీగారి ప్రభుత్వంలో ఇసుక దందాలు మట్టి దందాలు గ్రావెల్ దందాలతో హోరెత్తించి రోడ్లను నాశనం చేసి ఇప్పుడు అదే రోడ్ల మీద గుంతలు ఉన్నాయని డిజిటల్ కంపేనియన్ పేరుతో దొంగ నాటకాలు ఆడటం విడ్డూరంగా ఉంది. ఈ తతంగం చూస్తుంటే ఫోటోలు దిగడం అంటే చంపినోడే సంతాపం వ్యక్తం చేసినట్టు ఉంది. మీ గవర్నమెంట్ లో వేసినటువంటి సిమెంట్ రోడ్ల దగ్గర కూడా సెల్ఫీలు పెట్టే దమ్ము మీకుందా అని ఈ సందర్భంగా సవాలు చేశారు. అదే సిమెంట్ రోడ్లను మా గవర్నమెంటు వచ్చిన తర్వాత ఈ 24 నెలల కాలంలో అశ్వాపురం మండలంలో సుమారుగా నాలుగు కోట్ల రూపాయలు విలువైన 90 పైగా రోడ్లకు నాణ్యతా పరీక్షలకు మేము సిద్ధం మీరు సిద్ధమా అని అడుగుతున్నాం. ప్రతి పథకానికి ఒక రేటు ఫిక్స్ చేసి పాలించిన ఘనత మీది. దళిత బందుకు ఎంత బీసీ బంద్ కి ఎంత పట్టా చేస్తే ఎంత పోలీస్ స్టేషన్లో కేసులు పెట్టించి విడిపిస్తే ఎంత ఆఖరికి ఇల్లు కాలిపోయిన అభాగ్యులను కూడా వదిలిపెట్టలేదు మీ కార్యకర్తలు ఇప్పుడు మీరు నీతులు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉంది. నిజాయితీగా నిబద్ధతగా కులమత వర్గ భేదం లేకుండా పాలిస్తున్న ప్రజాప్రభుత్వాన్ని వేలెత్తి చూపే అర్హత మీకు లేదని చెపుతూ, మీరు చేసే అసత్య ప్రచారాలు దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని చెపుతూ సోయి లేని స్థితిలో మీరు పెట్టే పోస్టు మీ స్టేట్మెంట్లు చూసి జనం



# గోదావరి నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు, జెసిబి పట్టివేత

వెంకటాపురం అక్టోబర్ (27 ) ప్రజా గొంతుక ప్రతినిధి సతీష్ : ములుగు జిల్లా, వెంకటాపురం మండలం చొక్కాల గోదావరి పాయ వద్ద ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం అందిన వెంటనే రెవెన్యూ అధికారులు సోమవారం దాడులు నిర్వహిం చారు. 6 ట్రాక్టర్లు, ఇసుకను లోడ్ చేస్తున్న ఒక జెసిబిని స్వాధీనం చేసుకు వాటిని మండల తహసీల్దార్ కార్యాలయానికి తరలిం చారు. ఈ సంఘటనపై సంబంధిత వాహన యజమానులపై కేసులు నమోదు చేయనున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు దివ్యాంగులకు నెరవేర్చండి

– డెస్క్ అక్టోబర్27( ప్రజా గొంతుక) తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగులకు ఎన్నికల ముందు చెప్పిన వాగ్దానాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేకపో తుందో అర్థం కావడం లేదు అన్నారు. అలాగే ఆ విషయం కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులకు చెప్పాలని అన్నారు. మరియు తెలంగాణ రాష్ట్రంలో ఉండే రాజకీయ పాలకులు దివ్యాంగుల పట్ల ఎందుకు మౌనంగా ఉన్నారో!! ఎందుకు అసెంబ్లీలో దివ్యాంగుల సమ స్యలు అడుగుతలేరో వారి మౌనానికె వదిలి వేస్తున్నాం అని అన్నారు. తెలంగా ణ ప్రభుత్వం ఓట్లు వచ్చినప్పుడు మాత్ర మే సమ్మేళనాలు సభలు కార్యక్రమాలు పెడుతారు!! దివ్యాంగుల సమస్యలు మాత్రం ఎవరికి పట్టావా అని దివ్యాం గులు తెలంగాణ రాష్ట్రంలో ఉండే సోదరి సోదరా మణులు అన్నారు. దివ్యాంగుల సమస్యల పట్ల ప్రభుత్వానికి ఎమ్మెల్యేలు ఆయా నియోజకవర్గాలలో ఉండే ఎమ్మె ల్యేలు అసెంబ్లీలో తప్పనిస రిగా దివ్యా%శీ% గుల వాగ్దానాలు పెన్షన్స్, మరియు ఉచిత బస్సు ప్రయాణం,మరి యు 5/–శాతం రిజర్వేషన్ మరియు ఇందిరా మ్మ ఇండ్లు ఈ సమస్యల పైన ఎమ్మె ల్యేలు అసెంబ్లీలో గలమెత్తా లని అంటు న్నారు. దివ్యాంగులు ఎప్పుడు ఏ ఎన్ని కలు వచ్చినా దివ్యాంగులు అనే వారు ఆత్మవిశ్వాసంతో ఉంటారుఅని ఈ విషయం ప్రభుత్వం గుర్తుపెట్టుకోవాలని మరియు దివ్యాంగులకు ఏ వాగ్దానాలు మ్యానిఫాటోస్లో ఎన్నికల ముందర చెప్పా రో అవి వెంటనే అమలు చేయాలని వివిధ సంఘాల దివ్యాంగులు ప్రభుత్వా నికి డిమాండ్ చేస్తున్నారు.





# భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో భక్తుల రద్దీ.

కార్తీకమాసం మొదటి సోమవారం ప్రత్యేక అభిషేకాలు అంగరంగ వైభవంగా. రామచంద్రాపురం ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ అక్టోబర్ 27. సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ ఉత్సాహంగా కనిపించింది.తెల్లవారుజామునుండే భక్తులు భారీగా తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో మహా రుద్రాభిషేకం, సామూహిక అభిషేకాలు, దీపారాధనలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి.ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్ అధ్యక్షతన కార్తీకమాస ఏర్పాట్లు ఘనంగా జరిగాయి. ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలను కల్పించామని, దీపాలు వెలిగించేందుకు ప్రత్యేక మండపాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి సోమవారం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నామని, ఈ రోజు కూడా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదం స్వీకరించారని తెలిపారు.అర్చకులు ప్రహల్లాద మాట్లాడుతూ కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా స్వామివారికి మహా రుద్రాభిషేకం నిర్వహించామని, ఈ పవిత్ర మాసం మొత్తం ప్రతిరోజు అభిషేక కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని భక్తులను కోరారు.ఆలయ చరిత్ర మరియు ప్రత్యేకతలు బీరంగూడ గుట్టపై వెలసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం 13వ శతాబ్దంలో నిర్మించబడినదిగా నమ్ముతారు. ఈ ఆలయం "రెండవ శ్రీశైలం" అని భక్తులు ఆరాధించే పవిత్ర స్థలంగా ప్రసిద్ధి చెందింది. ప్రధాన దైవం శ్రీ మల్లికార్జున స్వామి (శివుడు) మరియు ఆయన సహధర్మచారిణి శ్రీ భద్రాంబ అమ్మవారు (పార్వతి దేవి).ఈ ఆలయం తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, అమీన్పూర్ మున్సిపాలిటీ, బీరంగూడలో ఉంది. ఆలయం సమీపంలోని బీరంగూడ గుట్ట చిన్న కొండపై స్వామివారు స్వయంభూ లింగరూపంలో వెలసినట్లు స్థానికులు విశ్వసిస్తున్నారు. భోగ మహర్షి, బృఘు మహర్షి ల కృషితో ఈ ఆలయం స్థాపించబడిందని పురాణాలు చెబుతున్నాయి.ప్రాచీన కాలంలో ఈ ప్రాంతంలో వీరభద్రుని నాలుగు అడుగుల విగ్రహం ఉండేదని, ఆ కారణంగా ఈ ప్రాంతాన్ని "(వీరప్ప)" లేదా "(బీరప్ప)" అని పిలిచేవారని, ఆ పేరు తరువాత "బీరంగూడ"గా మారిందని స్థానికులు చెబుతారు. కాకతీయుల పాలనలో ఈ ఆలయం గొప్ప ప్రాముఖ్యతను సంతరించుకుంది.ఆలయంలో శ్రీ గణపతి, వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి, ఆంజనేయ స్వామి, అమ్మవారి విగ్రహాలు ఉన్నాయి. ప్రతి రోజు నిత్య పూజలు, అర్చనలు, పంచామృతాభిషేకం, అష్టోత్తరం, రుద్రాభిషేకం ఘనంగా నిర్వహిస్తారు.మహాశివరాత్రి సందర్భంగా ఐదు రోజుల పాటు వేడుకలు జరుగుతాయి. అలాగే కార్తీకమాసం మొత్తం భక్తులతో ఆలయం కిటకిటలాడుతుంది. ఆలయ అంతర్గత మార్గం శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయానికి దారితీస్తుందని భక్తులువిశ్వసిస్తారు.1980ల దశకంలో ఆలయానికి అభివృద్ధి చెందుతూ విస్తరణ జరిగింది. ప్రస్తుతం ఇది సంగారెడ్డి జిల్లాలో అత్యంత ప్రసిద్ధ శైవక్షేత్రాలలో ఒకటిగా నిలిచింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మల్లేష్, శ్రీనివాస్, రమేష్ యాదవ్‌తో పాటు అనేక మంది భక్తులు పాల్గొన్నారు.








# లక్షలాది మందితో. దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తాం మందకృష్ణ మాదిగ

20 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ కేసు నమోదు చేయకపోవడం బాధాకరం ఎమ్మెస్పి రంగారెడ్డి జిల్లా రావుగళ్ళ,బాబు మాదిగచీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ దాడి ఘటన మీద కేసు ఎందుకు నమోదు చేయడం లేదు ?విశ్వాసాలు, ధర్మాల పేరుతో దాడులు చేస్తే వారికి చట్టాలు వర్తించవా..? (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 27:)సిజే పై దాడి చేసిన వ్యక్తిని తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని కోరుతూ చేపట్టే ఈఆత్మగౌరవ ర్యాలీకి దళితులతో పాటుగా న్యాయ వ్యవస్థ మీద గౌరవాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడడం కోసం కులాలు, మతాలు, పార్టీలతో సంబంధం లేకుండా పెద్ద ఎత్తున తరలి రండి.– ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ దేశ రాజధానిలో, అత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ గారి మీద దాడి జరిగితే ఇంకా కేసులు ఎందుకు నమోదు చేయడం లేదు ? ఎన్నో కేసులను సుమోటో గా స్వీకరిస్తున్న పోలీసు వ్యవస్థకు , న్యాయవ్యవస్థకు చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి కనిపించడం లేదా..? అనేక విషయాల మీద స్పందించే మానవ హక్కుల కమిషన్ కు మౌనం ఎందుకు..? కోర్టులో దాడి జరిగినా కంటెంట్ ఆఫ్ కోర్టు, కోర్టు ధిక్కరణ కింద శిక్షలు ఎందుకు పడవని అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు రావుగల్ల బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళఎమ్మెస్ పి నరసింహ మాదిగ, ఎమ్మెస్ పి శంషాబాద్ ఇంచార్జి కొత్తూరు రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ, ఎమ్మెస్ పి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాసారం శంకరరావు మాదిగ,రత్నం మాదిగ, బక్కని రవి మాదిగ, ఎర్ర కృష్ణమాదిగ, రాంచందర్ మాదిగ, ఎర్ర నవీన్ మాదిగ,గణేష్ మాదిగ, శంషాబాద్ అధ్యక్షులు చిన్నగండు భాస్కర్ మాదిగ, ఆనంద్ మాదిగ, బొబ్బిలి పాండు మాదిగ, సురేష్ మాదిగ,ప్రవీణ్ మాదిగ, రాజు మాదిగ,నిఖిల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# రైతు నేస్తం కార్యక్రమంలో హాజరుకండి సందేహాలు నివృత్తి చేసుకోండి

ఎస్ విజయ్ చంద్ర ఏడిఏ మదిర డివిజన్.... ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర ::ప్రతి మంగళవారం రైతు వేదికలలో ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్ ల ద్వారా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు మరియు అధికారులచే రైతులకు సలహాలు సూచనలు ఇవ్వటానికి రైతు నేస్తం కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ప్రతి మంగళవారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. ఈ కార్యక్రమంలో రైతులు అడిగిన సందేహాలకు శాస్త్రవేత్తలు మరియు అధికారులు అప్పటికప్పుడే సందేహ నివృత్తి చేయడం జరుగుతుంది 28వ తారీఖున జరగబోయే రైతు నేస్తం కార్యక్రమంలో ప్రతి కొనుగోలు కొరకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కాపాస్ కిసాన్ యాప్ గురించి మరియు మొక్కజొన్న కొనుగోళ్ల గురించి రైతులకు వివరించడం జరుగుతుంది. అలాగే ఇప్పుడు ఉన్న పంటల స్థితిగతులు మరియు పురుగులు తెగుళ్ల నివారణ చర్యలు రైతులకు వివరించడం జరుగుతుంది. కాబట్టి రైతు సోదరులందరూ కూడా ఎక్కువ సంఖ్యలో వీడియో కాన్ఫరెన్స్ ఉన్న మీ రైతు వేదికలలో హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.

# లాటరీ ద్వారా పారదర్శకంగా మద్యం షాపుల కేటాయింపు ఖరారు

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి... ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఖమ్మం : లాటరీ పద్దతి ద్వారా పారదర్శకంగా జిల్లాలో మద్యం షాపులు కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.సోమవారం స్థానిక సీక్వెల్ రిసార్ట్స్ లో నిర్వహించిన మద్యం (ఏ4) షాపుల కేటాయింపు ప్రక్రియలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 116 ఏ4 మద్యం షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గౌడ కులస్థులకు 18, ఎస్సీలకు 14 ఎస్టీ లకు 8 రిజర్వ్ చేయగా మిగతా 76 షాపులను ఓపెన్ టు ఆల్ గా కేటాయించి అన్ని షాపులకు లాటరీ ద్వారా కేటాయింపులు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని 116 ఏ4 మద్యం షాపులకు గాను 4430 దరఖాస్తులు వచ్చాయని అధికంగా గెజిట్ సీరియల్ నెం. 27 నకు 75, అత్యల్పంగా గెజిట్ నెం.లు 73, 75 లకు 24 చొప్పున దరఖాస్తులు అందినట్లు తెలిపారు. దరఖాస్తుదారుల సమక్షంలో ప్రతి షాపుకు లక్కీ డ్రా తీస్తూ పారదర్శకంగా లాటరీ పద్ధతిన మద్యం షాపుల కేటాయింపు ఖరారు చేశామన్నారు. ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా మద్యం షాపుల కేటాయింపు మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.లక్కీ డ్రాలో అదృష్టం వరించి, మద్యం షాపులను దక్కించుకున్నవారు నిబంధనలను అనుసరిస్తూ లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు, మద్దతుదారులు హాజరుకావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. వచ్చినవారికి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు మొబైల్ టాయిలెట్లు వైద్య శిబిరం తదితర సదుపాయాల కల్పన చేశారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తావులేకుండా రిసార్ట్ తో పాటు పరిసర ప్రాంతాల్లోనూ పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు.మద్యం షాపుల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి. జనార్ధన్ రెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి.నాగేంద్ర రెడ్డి సహాయ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు వేణుగోపాల్ రెడ్డి, తిరుపతి, ఎక్సైజ్ సిఐ కృష్ణ, ఎక్సైజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం28అక్టోబర్2025

# మడుపల్లిలో లో నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు.





డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సహకారంతో.ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కృషితో.మధిర మున్సిపాలిటీ మడుపల్లి గ్రామంలో నూతనంగా మంజూరు అయిన 33 బై 11 కేవీ సబ్ స్టేషన్ 3 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేస్తున్న పనులకు శంకుస్థాపన చేసేందుకు స్థలాన్ని పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మధిర టౌన్ ఏఈ అనిల్ కుమార్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి అసమర్థ పాలన నశించాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/27 గుంతల మయమైన రహదారులను తక్షణమే అభివృద్ధి పరచాలి..అశ్వాపురం మం" బిఆర్ఎస్పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలో భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు అంతర్గత రహదారులను అభివృద్ధి చెయ్యాలి అని నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా కోడి అమరేందర్ యాదవ్ మాట్లాడుతూ.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి దాదాపు 2 సంవత్సరాలు కావస్తున్న ఇంత వరకు ఇచ్చిన ఆరోగ్యం అమలు చేయలేని పరిస్థితి...ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఒక ఉపముఖ్యమంత్రితో పాటు మొత్తంగా ముగ్గురు మంత్రులు ఉన్నా జిల్లాకు ఒరిగింది మాత్రం శూన్యం.జిల్లాలోని రహదారులు మరణాలకు మార్గాలుగా మారినాయి. రహదారులపై ఎక్కడ చూసినా పెద్దపెద్ద గుంటలు ఏర్పడి సామాన్య ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్న గాని స్థానిక ఎమ్మెల్యే గానీ అధికారులు గాని నిమ్మకు నీరు ఎత్తనట్లు వ్యవహరించడం వారి చేతగానితనానికి నిదర్శనం.మండలం లో అన్ని రహదారులను తక్షణమే బాగు చేయాలని సామాన్య ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తున్నము.అదేవిధంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన అశ్వాపురం మండల కేంద్రం లో సెంట్రల్ లైటింగ్ మరియు డివైడర్ పనులను కూడా అతి త్వరలో పూర్తిస్థాయిలో ప్రజలకు అందించాలని డిమాండ్ చేస్తున్నాము.లేని పక్షాన మండల కేంద్రంలో రాబోయే రోజుల్లో స్థానిక ప్రజానీకంతో కలిసి భారీ ఎత్తున ధర్నా నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలియజేస్తున్నాము..ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి,సీనియర్ నాయకులు కందుల కృష్ణార్జున రావ్,దైదా నారాయణరెడ్డి,సూదిరెడ్డి గోపిరెడ్డి,నియోజకవర్గ ఎస్సీ. సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్ కుమార్,తుమ్మలచెరువు మాజీ ఎంపీటీసీ తాటి పూజిత,నక్కనబొయిన పాపారావు,చిలక వెంకటరామయ్య,నేలపట్ల సత్యనారాయణ రెడ్డి,చుంచు రామ్మూర్తి,బూర్గంపాడు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుంపేనా శ్రీను,భూక్య చందూలాల్,బొల్లినేని గణేష్,కొర్స దుర్గారావు,నెల్లిపాక మాజీ సర్పంచ్ గొర్రెముచ్చు వెంకటరమణ,కాలేటి,నరసింహారావు,మండల యువజన విభాగం అధ్యక్షులు గద్దల రామకృష్ణ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చల్లా రాజేష్,మండల బీసీ సెల్ అధ్యక్షుడు భాగవతపు సతీష్,మామిళ్ళ రాము,రసాల రమేష్,చాప ముత్తయ్య,బొర్రా శ్రీను,గొర్రె ముచ్చు వెంకటరమణ,నజీర్ సోను,తాటి వెంకటేశ్వర్లు,లకావత్ రామారావు,ఉప్పునోతుల మహేష్,శివారపు డాక్టర్ బాబు,చెట్టుపల్లి శేఖర్,మురికిపూడి అశోక్,గద్దల బాలకృష్ణ,మామిడాల శివ,బానోత్ నాగేష్,గద్దాల చందు,తోకల వెంకటేశ్వర్లు,తాటి బద్రి,కలవా శాంసన్,తదితరు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.






# నష్టపోయినరైతాంగాన్నిఆదుకోవాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: అధిక వర్షపాతంతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యలమంచి వంశీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం దుమ్ముగూడెం మండలంలోని రామకృష్ణాపురం, తూరుబాక, వైట్ నాగారం, బండారుగూడెం గ్రామాలలో పర్యటించి అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న పత్తి, వరి పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా యలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ వరి చేలో ఎండాకు తెగులు వల్ల దిగుబడి తగ్గే అవకాశం ఉందని, ఇప్పుడు కోతల సమయంలో వర్షాలు పడటం వల్ల చేలు పడిపోయి రైతులు దెబ్బతినే పరిస్థితి ఉందని అన్నారు. అలాగే పత్తి చేలో పండాకు తెగులు వల్ల 5, 6 క్వింటాలు వచ్చే పరిస్థితి కూడా లేదని అన్నారు. ఇప్పుడు తీసిన పత్తిని వ్యాపారస్తులు తేమ ఎక్కువ ఉంది, వర్షాలకు తడిచింది అని 4000కుమించి రేటు పెట్టట్లేదు అని అన్నారు. ప్రభుత్వ మద్దతు ధర 8110 రూపాయలు ఉంటే కనీసం సగం కూడా చేతికి రాని పరిస్థితి ఉందని అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం లెక్క కడితే 10075 రూపాయలు వస్తుందని . ఈ రేటును పత్తి రైతులకి క్వింటాకు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేస్తుందని అన్నారు.కపాస్ కిసాన్ యాప్ ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీనిలో బుక్ చేసుకోకుండా సీసీఐ కేంద్రానికి తీసుకెళ్తే పత్తిని దిగుమతి చేసుకోకపోవడం కరెక్ట్ కాదు అని అన్నారు. దీనిలో స్లాట్ బుక్ చేసుకుని అదేరోజు పత్తిని తీసుకువెళ్లకపోతే స్లాట్ రద్దయి మళ్ళీ కొత్త స్లాట్ బుక్ చేసుకోవాల్సిన పరిస్థితి రైతన్నంగాన్ని ఇబ్బంది పెట్టే విధంగా ఉందని అన్నారు. నెట్వర్క్ సరిగ్గా లేని పరిస్థితుల్లో ఈ యాప్ పనిచేయదని అన్నారు.రైతులకు రక్షణ గోడగా నిలుస్తామన్న కేంద్ర ప్రభుత్వం స్వేచ్ఛ వాణిజ్యం పేరిట అమెరికాతో ఒప్పందం చేసుకుని వ్యవసాయ ఉత్పత్తులను భారతదేశంలోకి దిగుమతి చేసుకుంటే భారతీయ వ్యవసాయ రంగం నష్టపోవటం జరుగుతుందని దీన్ని తెలంగాణ రైతు సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. అమెరికాతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు జరిగి ఆహార పంటలు దిగుమతి చేసుకోవడం అంటే దేశంలోని ప్రజలను వ్యవసాయ రంగానికి దూరం చేసినట్టే అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం దుమ్ముగూడెం మండల కార్యదర్శి బొల్లి సత్యనారాయణ, రైతు సంఘం నాయకులు మల్లారెడ్డి, అంబటి శ్రీనివాస్ రెడ్డి, బొల్లి సాయిబాబు, చేలికాని వెంకన్న, ముర్రం వెంకటేష్, కాక కామయ్య, గుత్తుల జై బాబు, ఖాదర్ బాబు, వేల్పుల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసి భవనాన్ కు భూమి పూజ..

ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక సీఐ: జి.అశోక్ రెడ్డి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/27 అశ్వాపురంమండల కేంద్రంలో గల చింతిర్యాల క్రాస్ రోడ్డు నందు మండల ఆదివాసీ జేఏసీ అధ్యక్షుడు కల్లూరి నరసింహారావు నేతృత్వంలో ఆదివాసీలు అందరు సమిష్టిగా నిర్మించబోతున్న ఆదివాసీ భవన్ భూమి పూజ కార్యక్రమం సోమవారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐ జి.అశోక్ రెడ్డి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆదివాసిలందరు ఐక్యంగా ఏర్పడి జేఏసీ తరుపున ఆదివాసీ భవనం ఏర్పడు చేసుకోవటం, అనేది నిజంగా గొప్ప విషయం అని కొనియాడారు. ఇదే స్ఫూర్తి తో ముందుముందు మరిన్ని కార్యక్రమాలు చేపట్టి రాబోయే తరానికి ఆదర్శం కావాలని కోరారు. జేఏసీ అధ్యక్షుడు కల్లూరి నరసింహారావు మాట్లాడుతూ, మండల కేంద్రంలో ఆదివాసీ భవనం నిర్మించాలనేది ఆదివాసీల కల అని, దానికి ఈ రోజు బీజం పడి భూమి పూజ కార్యక్రమం చేపట్టటం జరిగింది అని తెలిపారు. ఈ మహోన్నతమైన కార్యక్రమానికి సహాయ సహకారాలు అందిస్తున్న ఆదివాసీ ఉద్యోగులకు, ఆదివాసీ రాజకీయ నాయకులకు, వ్యాపారవేత్తలకు,యావత్ మండల ఆదివాసీ ప్రజానీకానికి మండల జేఏసీ తరుపున ధన్యవాదాలు తెలిపారు.అదే విధంగా పిలవగానే విచ్చేసిన స్థానిక సీఐ కు ఆదివాసీ జేఏసీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ఉపాధ్యక్షులు తోకల చంద్రశేఖర్, పెసా అధ్యక్షులు చాప ముత్తయ్య, మాజీ ఎంపిటిసి తాటి పూజిత, తుడుందెబ్బ జిల్లా ప్రచారం కార్యదర్శి తంగేళ్ల భద్రయ్య, అధ్యక్షులు తెల్లం శ్రీను,జేఏసీ సభ్యులు బొర్ర. శ్రీను, కోర్స దుర్గరావు, కాలేటి నరసింహారావు, పర్షిక సూరిబాబు, తాటి నాని, బండ్ల తిరుమలయ్య, తాటి భద్రయ్య, చింత వెంకటేష్, ఇర్ప లక్ష్మణ్, మోహన్ రావు, కుంజా రామరావు, తదితరులు పాల్గొన్నారు.



# ఛట్ పూజ సందర్భంగా ఉత్తర భారతీయులకు చెరుకు పంపిణీ చేసిన మాదిరి ప్రిథ్వీరాజ్.

ప్రజా గొంతుక రామచంద్రపురం న్యూస్ ప్రతినిధి యువ కిషోర్ అక్టోబర్ 27. ఉత్తర భారతీయులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే ఛట్ పూజ పండుగ సందర్భంగా, ఎండీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పటాన్‌చెరు పట్టణంలోని ఎండీఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో మాదిరి ప్రిథ్వీరాజ్ ఉత్తరాది ప్రజలకు చెరుకును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ, పటాన్‌చెరు నియోజకవర్గం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తోంది. దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రజలు ఇక్కడ నివసిస్తూ పరస్పర స్నేహభావంతో జీవిస్తున్నారు. అందరి సంక్షేమం, ఆర్థికాభివృద్ధి కోసం ఎండీఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ కృషి చేస్తోంది అన్నారు. అనంతరం ఉత్తర భారతీయ సోదర సోదరీమణులందరికీ ఛట్ పూజ శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ ఛట్ పర్వదినం అందరికీ ఆరోగ్యం, ఆనందం, అభివృద్ధి చేకూర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.





# పేరూరు దేవాలయం చైర్మన్ మరియు పాలకమండలి రెండవసారి ప్రమాణ స్వీకారం...

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:27 నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలం పేరూరు స్వయంభూ సోమేశ్వర దేవాలయం చైర్మన్ మరియు పాలకమండలి, రెండవసారి ప్రమాణ స్వీకారం.ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హాలియా ఏఎంసి చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,మాట్లాడుతూ దేవాలయం అభివృద్ధికి చైర్మన్ పాలకమండలి కృషి చేస్తున్నారని అంతకుమించి ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ప్రభుత్వపరంగా మరియు వ్యక్తిగతంగా ఈ దేవాలయం అభివృద్ధికి అనేకమైన నిధులను మంజూరు చేయించి దేవాలయం అభివృద్ధికి పాటుపడుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ, హాలియా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి ,ఈ ఓ పోశం శ్రీనివాస్ ,వెంకటేశ్వర్లు , చవ్వాకుల రాజు ,కోట నాగిరెడ్డి, శోభన్ మరియు గ్రామంలోని పెద్దలు, ఆలయ ఈవో,భక్తులు పాల్గొనడం జరిగింది














# మాదక దవ్యాల పై అవగాహన సదస్సు, మండల కేంద్రంలో

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం: మండలం ప్రజా గొంతుక అక్టోబర్/27మాదక ద్రవ్యాలు లేని సమాజాన్ని నిర్మించడంలో విద్యార్థుల పాత్ర కీలకమని అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు చైతన్యం %-% డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల తో స్థానిక పోలీస్ స్టేషన్ నుండి జగదాంబ సెంటర్ వరకు ప్ల కార్డ్స్ పట్టుకొని భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ అశోక్ రెడ్డి మాట్లాడుతూ,గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాలను సేవిస్తే శారీరకంగా, మానసికంగా, కుటుంబ పరంగా, సమాజ పరంగా ఎదురయ్యే సమస్యలు, చట్టాల ద్వారా పడే శిక్షలను వివరించారు. అసాంఘిక కార్యకలాపాలు గానీ, వ్యక్తుల సమాచారం గానీ తెలిస్తే స్థానిక పోలీసులకు గానీ, 100 నంబర్‌కు డయల్ చేసి తెలుపలన్నారు. జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా పని చేస్తున్న పోలీస్ శాఖకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఎస్ఐ రాజేష్, పోలీస్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






# లక్కీడ్రా ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి అక్టోబర్ 27) మద్యం దుకాణాల లైసెన్సుల జారీ కోసం సోమవారం మెదక్ బోధన్ రోడ్ లోని వెంకటేశ్వర గార్డెన్ లో లాటరీ పద్ధతిలో వైన్ షాపుల కేటాయింపునకు లక్కీ డ్రా నిర్వహించారు. కలెక్టర్ రాహుల్ రాజ్ నేతృత్వంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా సాఫీగా ఈ ప్రక్రియ కొనసాగింది. నూతన ఎక్సయిజ్ పాలసీ నియమ, నిబంధనలను అనుసరిస్తూ ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పక్కాగా ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని 49 మద్యం షాపులకు గాను మొత్తం 1420 దరఖాస్తులు దాఖలయ్యాయి. ఒక్కో షాపు వారీగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన వారిని ఆహ్వానిస్తూ, వారి సమక్షంలో కలెక్టర్ రాహుల్ రాజ్ లక్కీ డ్రా తీస్తూ మద్యం దుకాణాల కేటాయింపును ఖరారు చేశారు. లక్కీ డ్రా కోసం వినియోగించిన టోకెన్ లను అందరికీ చూపిస్తూ, పారదర్శకంగా డ్రా నిర్వహించారు. ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా లక్కీ డ్రా ప్రక్రియ ప్రారంభం నుండి చివరి వరకు ఫొటో, వీడియో చిత్రీకరణ జరిపించారు. పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరు కావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా వెంకటేశ్వర గార్డెన్ తో పాటు పరిసర ప్రాంతాల్లోనూ కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అదనపు ఎస్పీ మహేందర్, డి.ఎస్.పి ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును పర్యవేక్షించి, అధికారులకు పలు సూచనలు చేశారు. లక్కీ డ్రాలో అదృష్టం వరించి వైన్ షాపులు కేటాయించబడిన వారు నిబంధనలను అనుసరిస్తూ, లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లించేందుకు వీలుగా వేదిక వద్దనే అవసరమైన ఏర్పాట్లు కల్పించారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి ఇతర అధికారుల పర్యవేక్షణలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా లాటరీ ప్రక్రియ కొనసాగించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మీడియాతో మాట్లాడుతూమెదక్ జిల్లాలో మొత్తం 49 మద్యం షాపులు ఉన్నాయని మెదక్ వెంకటేశ్వర గార్డెన్లో అత్యంత పారదర్శకంగా ఫోటోగ్రఫీ వీడియోగ్రఫీ ద్వారా లక్కీ డ్రా తీయడం జరిగిందన్నారు. ఇందులోరిజర్వేషన్ ప్రాతిపదికలో భాగంగా గాను ఎస్టి -01, ఎస్సీ-06 , గౌడ కులానికి సంబంధించి-09 మొత్తం 16 షాపులు కేటాయించామన్నారు, మిగతా 33 షాపులు అన్ రిజర్వ్ కింద కేటాయించడం జరిగిందన్నారు.ఇందులో 18 షాపులకు మహిళలు లాటరీ గెలుచుకోగా, 31 షాపులకు పురుషులు దక్కించుకోవడం జరిగిందన్నారు. మద్యం టెండర్లు దక్కించుకున్న వారు డిసెంబర్ ఒకటో తేదీ నుంచి మద్యం షాపులు కేటాయించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## రాగి జావ కేంద్రం ప్రారంభం

చౌటుప్పల్ : (ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని పైలాన్ ప్రక్కన ఎస్ఆర్ఎస్ రాగి జావ కేంద్రం ప్రారంభించడం జరిగిందని రాగి జావ కేంద్రం నిర్వహకులు సుర్కంటి కల్పన శైలజ తెలిపారు.నిర్వాహకులు మాట్లాడుతూ మా కేంద్రంలో రాగిజావ,జొన్నజావ,జొన్న సద్దన్నం,రాగి సద్దన్నం,కొర్ర సద్దన్నం,సామలు సద్దాన్నం,అరకల సద్దన్నం మొదలగున్నవి మావద్ద లభించునని తెలిపారు.ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ఆహార పదార్దాలని వీటివల్ల మానసిక విల్లాసం,శరీరం దృడంగా ఉంటుందని తెలిపారు.చౌటుప్పల్ పట్టణ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో ఎస్ఆర్ఎస్ రావి జావ కేంద్రాన్ని ఏర్పాటు చేసామని అన్నారు



## ధాన్యం కొనుగోలు పూర్తయ్యే వరకు పర్యవేక్షణ చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి అక్టోబర్ 27 ) సోమవారం మెదక్ మండలం రాయనపల్లి గ్రామంలో ఐ.కె.పి ధాన్యం కొన్నిగోలు సెంటర్ ను పరిశీలించారు.సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూఅన్నదాతలు ఎంతో శ్రమించి పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించి,ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కేంద్రాలకు వచ్చే చివరి గింజను కొనుగోలు చేసేందుకు జిల్లా లో498 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు .అధికారులు కేంద్రాలను పర్యవేక్షణ చేస్తారని,రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దాన్యం కొనుగోలు పక్కాగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. గన్ని బ్యాగులు,తేమ కొలిచే యంత్రాలు, తూకం యంత్రాలు, రైతులకు కనీసం మౌలిక వసతులు ,లోడింగ్ అన్ లోడింగ్ లో జాప్యం రాకుండా తగు రవాణా సదుపాయాలు మొదలగునవన్నీ ప్రతీ కొనుగోలు కేంద్రంలో అందుబాటులో ఉండే విధంగా అధికారులను ఆదేశించామన్నారు . ఏ రోజు కా రోజు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ,వాటి వివరాలను రిజిస్టర్ లో, ట్యాబ్ లో నమోదు చేసి వీలైనంత త్వరగా రైతుల ఖాతాలో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అధికారులు సిబ్బంది ఉన్నారు.

## అమరులు ఉద్యమకారులు ఇప్పుడు గుర్తొచ్చారా?

సంగిశెట్టి క్రిస్టఫర్ టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భువనగిరి అక్టోబర్ 27 ప్రజా గొంతుక ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన అమరులు ఉద్యమకారులు కల్వకుంట్ల కవితకు ఇప్పుడు గుర్తొచ్చారా అని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు తెలంగాణ అంటేనే త్యాగాలు అనేక త్యాగాలతోటి 1200 మంది అమరత్వం ఇచ్చి వేలాదిమంది త్యాగాలు చేస్తే త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో మీ నాన్న కేసీఆర్ 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరోజు కూడా ఉద్యమకారులను అమరుల కుటుంబాలను గుర్తించిన పాపాన పోలేదని ఆయన అన్నారు కల్వకుంట్ల కవిత నిన్న గాక మొన్న అమరులకు ఉద్యమకారులకు క్షమాపణ చెప్పినంత మాత్రాన ఉద్యమకారులు కల్వకుంట్ల కవితను నమ్మే పరిస్థితులో లేరని ఆయన అన్నారు ఏది ఏమైనప్పటికీ అమరుల ఉద్యమకారుల ఉసురు కచ్చితంగా కేసీఆర్ బి.ఆర్.ఎస్ పార్టీకి తగులుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా కవితమ్మ మీ నాన్నతో కేసీఆర్ తో క్షమాపణ చెప్పిస్తే కొంతమేరకు ఉద్యమకారులు ఆలోచిస్తారేమో అని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ నేటి వరకు ఉద్యమకారుల పూసే ఎత్తడం లేదన్నారు

## ప్రజావాణి కార్యక్రమంలో 4 ఫిర్యాదులను స్వీకరించిన మెదక్ జిల్లా అదనపు ఎస్పీ.ఎస్. మహేందర్

ప్రజాగొంతుక( మెదక్ ప్రతినిధి అక్టోబర్ 27) మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలోసోమవారం రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, మెదక్ జిల్లా అదనపు ఎస్పీ శ్రీ.ఎస్. మహేందర్ గారు ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు.జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను నేరుగా అదనపు ఎస్పీ గారికి తెలియజేశారు. మొత్తం 4 ఫిర్యాదులను స్వీకరించి, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు.కొన్నింటిపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్ఐలతో టెలిఫోన్ ద్వారా మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ %-%ప్రజలు ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా పోలీసు అధికారులను సంప్రదించాలి. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా పరిశీలించి న్యాయం చేయడం పోలీస్ శాఖ ధ్యేయం. ప్రజల విశ్వాసం పెంపొందించడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.అలాగే ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, వాటిని వేగవంతంగా పరిష్కరించే ప్రయత్నం కొనసాగుతుందని తెలిపారు.









## పాత పినపాక శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు

ప్రజా గొంతుక న్యూస్ //ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మండలంలోని పాత పినపాక గ్రామంలో కార్తీక సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున నుంచి ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ పూజారి ఆధ్వర్యంలో అష్టోత్తర పూజలు ధూప దీప నైవేద్యాలు వేద మంత్రోచ్ఛరణలతో అభిషేకాలు పూజలు నిర్వహించారు. కార్తీక మాసం కావడంతో ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలు చేశారు. మహిళలు చిన్నారులు యువకులు పూజలు చేసి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పూజారులు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్నటువంటిసంక్షేమపథకాలకు

50 బిఆర్ఎస్ కుటుంబాలు. పినపాక శాసనస%వ%భ్యులు పాయం వెంకటేశ్వర్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో ప్రజా కొంత న్యూస్ అక్టోబర్/27ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు మణుగూరు మండలం లో పగిడేరు గ్రామం నందు బీఆర్ఎస్ పార్టీకి చెందిన 50 కుటుంబాలు పినపాక శాసనసభ్యులు పోయం వెంకటేశ్వర్లు.సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలో రైతులకు ఋణ మాఫీ, వరి పండించిన రైతులకు రూ.500/- బోనస్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, యువతకు 55 వేల ఉద్యోగాలు భర్తీ, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విధ్యుత్, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం 5లక్షల నుండి 10 లక్షలకు పెంపు, మహిళా సంఘాలకు ఋణాలు, గ్యాస్ సబ్సిడీ, ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల మంజూరు లాంటి మహోత్తరమైన పథకాలు చేపట్టడం జరిగిందన్నారు.ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నియోజకవర్గ వ్యాప్తిగా బిఆర్ఎస్ కార్యకర్తలు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపిన ఎమ్మెల్యేశ్రీ.పాయం వెంకటేశ్వర్లు అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్యకర్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం స్థాపించినప్పటి నుండి మీ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై మరియు మన నియోజకవర్గానికి మీరు అందిస్తున్న అద్భుత పాలన నడుపుతున్నటువంటి తీరును చూసి మీతో నడవాలని నిర్ణయం చేసుకోవడం జరిగింది. మొత్తం 50 కుటుంబాలు మీ చేతుల మీదుగా కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీలో చేరడానికి నిర్ణయించుకోవడం జరిగిందని తెలుపుతూ మాజీ సర్పంచ్ తాటి భిక్షం గారి నేతృత్వంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మా అభ్యర్థులను స్వీకరించి మమ్మల్ని కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా చేర్చుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరి నాకి నవీన్ , మాజీ సర్పంచ్ తాటి బిక్షం . మాజీ సర్పంచ్ సావిత్రి శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు . గుండ గాని నాగేశ్వరరావు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం28అక్టోబర్2025

# డ్రగ్స్ నివారణ పై అవగాహన సదస్సు



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దుమ్ముగూడెం పోలీస్ శాఖ, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలు, వాటి నివారణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. దుమ్ముగూడెం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటప్పయ్య ఆదేశానుసారం కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్. క ృష?వేణి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మానసికంగా ద ృఢంగా ఉండి, తమ జీవిత లక్ష్యాలపై కేంద్రీకరించాలని, మానసిక ప్రశాంతతను కాపాడుకోవడం ద్వారా ప్రతి ఒక్కరు తమ జీవితంలో విజయం సాధించగలరని అన్నారు. డ్రగ్స్, మద్యపానం, స్మార్ట్‌ఫోన్ వ్యసనం వంటి చెడు అలవాట్లు యువతలో క్రమశిక్షణను దెబ్బతీస్తాయని, వీటినుండి దూరంగా ఉండి తల్లిదండ్రులు, గురువుల ఆశీస్సులతో మంచి పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పోలీస్ శాఖ నుండి పి. నాగేశ్వరరావు మాట్లాడుతూ నేటి యువతలో డ్రగ్స్ మరియు సైబర్ వ్యసనం పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని, ఒక తప్పు నిర?యం జీవితాన్ని నాశనం చేసే అవకాశం ఉందని హెచ్చరించారు.సమయం విలువైనది, క్రమశిక్షణతో, సరైన దిశలో క ృషి చేస్తే చిన్న వయసులోనే గొప్ప విజయాలు సాధించవచ్చని చెప్పారు.అలాగే విద్యార్థులు తప్పు స్నేహితుల ప్రభావానికి లోనుకాకుండా, "తక్కువ సమయంలో ఎక్కువ నేర్చుకోవడం, శారీరక వ్యాయామం, ధ్యానం" వంటి అలవాట్లను పెంపొందించుకోవాలని సూచించారు. అదేవిధంగా స్టూడెంట్ కౌన్సిలర్ మరియు తెలుగు అధ్యాపకులు కె.పి.డి.వరరాజు మాట్లాడుతూ డ్రగ్స్ వ్యసనం వల్ల మెదడు పనితీరు తగ్గడం, మానసిక ఆందోళన, కుటుంబ సంబంధాలు దెబ్బతినడం వంటి సమస్యలు తలెత్తుతాయని వివరించారు. విద్యార్థులు పాజిటివ్ థింకింగ్, స్నేహభావం, మానసిక ప్రశాంతత వంటి విలువలను అలవర్చుకోవాలని సూచించారు.ఆయన డ్రగ్స్ వినియోగం చట్టవిరుద్ధమని, ఒకసారి అలవాటు అయితే బయటపడటం చాలా కష్టం అవుతుందని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మల్లెల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ స్వఛరేద సేవా కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, సేవాభావం, క్రమశిక్షణ, మరియు నాయకత్వ గుణాలు అభివ ృద్ధి చెందుతాయని చెప్పారు. యువత దేశ భవిష్యత్తు కావున వారు తమ శక్తి సామర్థ్యాలను మంచిపనుల కోసం వినియోగించుకోవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నరసింహకుంట అలుగు ఎత్తు తగ్గించాలి:

## మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్,



హైడ్రా కమిషనర్ రంగనాథ్ గ్రామస్తుల విజ్ఞప్తి చేసిన మహేశ్వరం నియోజకవర్గం నాయకులు మహేశ్వరం నియోజకవర్గం నుండి శంషాబాద్ వెళ్లాలంటే వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు.. మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 27:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ అధ్యక్షులు యదీష్ మాట్లాడుతూ...శంషాబాద్ మండలంలోని పెద్దగోల్కొండ గ్రామ పరిధిలో గల నరసింహకుంట (ఐడి నెంబర్. 2385) వద్ద కొందరు వ్యక్తులు అలుగు ఎత్తు పెంచడంతో, వర్షాకాలంలో ఎఫ్ టి ఎల్ స్థాయిని మించి నీరు నిల్వ అవుతూ, ఔటర్ రింగ్ రోడ్ ( ఔటర్ రింగ్ రోడ్) ఎగ్జిట్ నెంబర్.15 వద్ద నీటి మునక సమస్య ఏర్పడుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.సాధారణ వర్షాలకు కూడా కుంట నిండిపోవడంతో,వరదనీరు రహదారిపై నిలిచి పాదచారులు,వాహనదారులు తీవ్ర అసౌకర్యం ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఇది ప్రజల భద్రతకు ముప్పుగా మారిందని పేర్కొన్నారు.నరసింహకుంట అలుగు ఎత్తును పూర్వస్థితికి తగ్గించి,నీరు సాఫీగా బయటకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని హెచ్ఎండిఏ కమిషనర్ ని గ్రామస్థులు సవినయంగా కోరారు.ఈ విజ్ఞప్తిని మాజీ సర్పంచులు మరియుగోల్కొండ దగ్గరలోని ఓ ఆర్ ఆర్ ఎగ్జిట్ 15 వద్ద వర్షాల వల్ల గత కొన్ని నెలలుగా నీరు నిలువ ఉండడంతో వాహనదారులకు ఇబ్బందిగా మారిందనీ..... రాకపోకలకు అంతరాయం కలుగుతుందనీ..... వర్షం నీరు నిలవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి అని....తక్షణమే చర్య తీసుకోవాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ని మహేశ్వరం బిజెపి మండల అధ్యక్షులు టి. యాదేశ్ మరియు రాష్ట్ర యువమోర్చా నాయకులు కుండే వెంకటేష్ కలిసి సమస్య వివరించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి మండల కార్యదర్శి బొమ్మ దేవేందర్, మహేందర్ బాబు.... చిన్న గోల్కొండ అనంత, వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ రవి,పెద్దగోల్కొండ గ్రామ ప్రజలు సంయుక్తంగా సమర్పించారు.



# మున్సిపల్ ఎన్నికలు వెంటనే నిర్వహించాలని కలెక్టర్ కు విజ్ఞప్తి

మేడ్చల్ అక్టోబర్ 27 ( ప్రజా గొంతుక )మేడ్చల్ జిల్లా లోని కొంపల్లి, దూలపల్లి, గుండ్లపోచంపల్లి, దుండిగల్, మేడ్చల్,తూంకుంట మునిసిపాలిటీలలో ఎన్నికలు తక్షణమే నిర్వహించాలని జిల్లా కలెక్టర్‌కు పలువురు ప్రజా ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఎన్నికలు జరిగితే ప్రజలకు ఉపశమనం లభిస్తుందని వారు తెలిపారు.వార్డుల విభజన, రిజర్వేషన్లు పూర్తి చేసి త్వరితగతిన ఎన్నికలు నిర్వహించాలని కోరారు.ప్రజాస్వామ్య విలువలను కాపాడే దిశగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జెమ్మి నాగామణి కొంపల్లి, మాజీ సర్పంచ్ కావలి గణేష్ దుండిగల్, బైరి ఈశ్వర్ గుండ్లపోచంపల్లి, యు. సత్యనారాయణ మాజీ చైర్మన్, మార్కెట్ కమిటీ మేడ్చల్, మలన్‌లలి అనిత మాజీ జడ్పీటీసీ శామీర్పేట్, జె. దేవరాజ్ మాజీ కౌన్సిలర్ మేడ్చల్ మున్సిపల్, యు. మహేష్ మాజీ వార్డ్ మెంబర్ లింగాపూర్, బి. మదుసూదన్ మాజీ వార్డ్ మెంబర్ దూలపల్లి తదితరులు పాల్గొన్నారు.



# కార్తీకమాసం సందర్భంగా భక్తులకు అన్ని సౌకర్యాలు శ్రీ భక్త మార్కండేయ శివాలయ కమిటీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- మానవుని ఆధ్యాత్మికాభివృద్ధికి కార్తీకమాసం ఎంతో పవిత్రమని భావిస్తూ, శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో భక్తుల కోసం అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు వనం పర్వతాలు తెలిపారు.మహిళలు దీపాలు వెలిగించేందుకు ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. కార్తీకమాసం సందర్భంగా ప్రతిరోజూ సాయంత్రం ఆకాశదీపం వెలిగించే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.సోమవారం ఆకాశదీపం కార్యక్రమాన్ని పద్మశాలి సంఘం అధ్యక్షులు కోట కిషోర్, ఆలయ అర్చకులు చిదంబర శర్మ లు ఆచారసంప్రదాయాల ప్రకారం ప్రారంభించారు.

# అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా భారీ బైక్ ర్యాలీ





ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి అక్టోబర్ 27 )సోమవారం రోజు జిల్లా పోలీస్ కార్యాలయం నుండి రాందాస్ చౌరస్తా మీదుగా వెల్కమ్ బోర్డు వరకు ప్రారంభమైన భారీ బైక్ ర్యాలీ, తిరిగి రాందాస్ చౌరస్తా వద్ద ముగిసింది. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ఆదేశాల మేరకు, మెదక్ జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్ గారి ఆధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ మాట్లాడుతూ, మెదక్ జిల్లాలో విధి నిర్వహణలో 14 మంది పోలీసులు ప్రాణాలు అర్పించారు. అదేవిధంగా, ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా సెంట్రల్ మరియు రాష్ట్ర పోలీస్ విభాగాల 191 మంది సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించారు. ఈ బైక్ ర్యాలీ ద్వారా మన అమరవీరులను స్మరించుకుంటూ, వారి త్యాగం వెలకట్టలేనిదని గుర్తుచేసుకుంటు సాగింది, వారి సేవలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ ఏఆర్ డీఎస్పీ శ్రీ రంగా నాయక్ , మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్ ఎస్బీ ఇన్స్పెక్టర్ శ్రీ ఎస్. సందీప్ రెడ్డి ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది మరియు స్థానిక యువత పాల్గొన్నారు.





# బాధితు కుటుంబ సభ్యులను పరిమర్శించిన మాజీ ఎమ్మెల్యే ఏం పద్మ దేవేందర్ రెడ్డి.

ప్రజాగొంతుక (మెదక్ అక్టోబర్ 27 )మెదక్ మండలం శివ్వాయిపల్లి గ్రామానికి చెందిన మంగ సంధ్యారాణి, కూతురు మంగ. చందన కర్నూల్ సమీపంలో జరిగిన బస్సు అగ్ని ప్రమాదంలో మృతి చెందారు. సోమవారం శివ్వాయిపల్లి పల్లి గ్రామానికి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఏం.పద్మ దేవేందర్ రెడ్డి చేరుకొని సంధ్యారాణి,చందన మృత దేహాలకు పూలమాలలు వేసే నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు ఆనంద గౌడ్,సిద్ధ గౌడ్,లను పరామర్శించి మనోధైర్యాన్ని తెలిపారు. బస్సు అగ్నిప్రమాదంలో తల్లి,కూతురు సజీవ దాహనం కావడం చాలా బాధాకరమని అన్నారు.వీరి వెంట మెదక్ మండల పార్టీ అధ్యక్షులు అంజ గౌడ్,రైతు బందు మండల మాజీ అధ్యక్షులు కొత్తపల్లి. కిష్టయ్య,మాజీ ఎంపిటిసి సిద్దయ్య, మాజీ సర్పంచ్ మాదవి రవీందర్, పాపన్నపేట్ మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్,నాయకులు నరేందర్, విట్టల్, తదితరులు ఉన్నారు.

# పత్తి రైతులు సీసీఐ కొనుగోలు కేంద్రం వద్దే పత్తి విక్రయించాలి



జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్ ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:పత్తి రైతులు తమ పత్తి పంట ను సీసీఐ కొనుగోలు కేంద్రం వద్దే విక్రయించాలని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్ అన్నారు.ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని దగ్గరలో ఉన్న సీసీఐ కొనుగోలు కేంద్రం వద్దనే తమ పత్తిని విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర రూ.8110 పొందాలని సూచించారు.సిసిఐ నిబంధనకు అనుకూలంగా తేమశాతంతో నాణ్యమైన పత్తిని తీసుకెళ్లి విక్రయించాలన్నారు.దళారులను నమ్మి తక్కువ ధరకు పత్తి అమ్మ వద్దు అని రైతులకు తెలిపారు.సీసీఐ నిబంధనలకు అనుగుణంగా ఉన్న పత్తిని సిసిఐ కేంద్రంలో ఎవరైనా అవకతవకలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని కూడా తెలిపారు.సీసీఐ కొనుగోలు కేంద్రంలో ఎవరైనా కావాలని రైతులను మోసం చేస్తే అట్టి కేంద్రం పై చట్టరీత్యా చర్యలు కూడా తీసుకోబడును అని అన్నారు.పత్తి రైతులకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా సీసీఐ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతోంది అదేవిధంగా ఏ రైతుకైనా ఎక్కడ ఇబ్బంది జరిగిన నేరుగా మమ్మల్ని సంప్రదించవచ్చు అని తెలిపారు.జనగామలో చిల్లర కాంటలు అన్ని మూసి తలాలు వేశాము అని అన్నారు.అదేవిధంగా ఎవరైన ఇంకా నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ హెచ్చరించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాల తనిఖీ...




ప్రజాగొంతుక (పాపన్నపేట అక్టోబర్ 27 ) మండల కేంద్రం పాపన్నపేటలో డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ బృందాలు సోమవారం పలు చోట్ల తనిఖీలు నిర్వహించాయి.ప్రయాణ ప్రాంగణ ప్రాంతం, ప్రధాన చౌరస్తా, దుకాణాల్లో సిబ్బంది ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు.పేలుడు పదార్థాలు, మత్తు పదార్థాలను గుర్తించేందుకు, అవాంఛనీయ ఘటనలు జరగకుండా తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.ఎస్సై శ్రీనివాస్ గౌడ్, ఏఎస్సై దేవిదాస్, కానిస్టేబుళ్లు, తదితరులున్నారు.

# ధ్వంసం అయిన రహదారులను వెంటనే నిర్మించాలి



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: ఇసుక లారీల వల్ల పూర్తిగా ధ్వంసం అయిన భద్రాచలం వెంకటాపురం ప్రధాన రహదారని వెంటనే పునర్నిర్మించాలని దుమ్ముగూడెం బిఆర్ ఎస్ పార్టీ మండల కన్వీనర్ కనితి రాముడు డిమాండ్ చేశారు. సోమవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపుమేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా రహదారులు నిర్మించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన ధర్నా రాస్తారోకో కార్యక్రమాలలో భాగంగా దుమ్ముగూడెం మండలంలో బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ములకపాడు వద్ద ప్రధాన రహదారిపై ధర్నా రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భముగా పార్టీ కన్వీనర్ కణితి రాముడు మాట్లాడుతూ ఈ ఏజెన్సీ ప్రాంత ప్రజల యొక్క సంపదను దోచుకుంటున్న ప్రభుత్వం కనీసం రహదారుల బాగోగులు గాలికొదిలి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నది అని ఏదైనా ప్రమాదం జరిగిన గాని కనీసం అంబులెన్స్ వెళ్ళటానికి కూడా లేని దుస్థితి లో రహదారులు తయారయయని, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండి కూడా జిల్లాలోని రోడ్ల నిర్మాణానికి నిధులు సమకూర్చలేని పరిస్థితి ఉందని అన్నారు. తెలంగాణా వచ్చి 12 ఏండ్ల కాలంలో గత పది ఏండ్ల లో రహదారులు ఈ దుస్థితిలో లేవని స్థానిక ఎమ్మెల్యే సైతం అభివృద్ధి కోసం పార్టీ మారనని చెప్పుకున్నప్పుటికి అభివృద్ధి అనేది ఈ ప్రాంతానికి అమడదురంలోనే ఉన్నదని విమర్శించారు. అభివృద్ధి అనేది ఈ రెండు సంవత్సరాల కాలంలో జరగక పోగ.. విధ్వంసానికి గురైనదని అన్నారు. ప్రభుత్వం తక్షణమే భద్రాచలం నుండి వాజేడు వారకు పాడైపోన రహదారులను నిర్మించి ప్రజా రవాణా వ్యవస్థ మెరుగు పడేలా చూడాలని లేకపోతే ప్రజాపోరాటాలతోటి ప్రభుత్వాన్నినిలదిస్తా మని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకురాలు మాజీ ఎంపీపి.రెసు లక్ష్మీ. పిఏసీఎస్ డైరెక్టర్ లు బొల్లి వెంకట్రావు కాలవ పూర్ణయ్య. పార్టీ మాజీ మండల కార్యదర్శి కణితి లక్ష్మణ్, పార్టీ మాజీ ఉపాధ్యక్షులు తునికి కామేష్ ,పార్టీ సినియర్ నాయకులు జుంజురి జయసింహ, పార్టీ యూత్ కమిటీ నాయకులు రావూలపల్లి పృధ్వి, వాగే కిట్టు, కుమ్మరికుంటా సూర్య, జిలకర గంగరాజు, పుసం రాజేష్, మాజీ ఉపసర్పంచ్ మడకం భూపతి, పార్టీ నాయకులు అనిల్, తంత్రపల్లి వెంకటేశ్వర్లు, బిలపటి లక్ష్మణరావు, కాటిబోయిన శ్రీను, కుంజా ప్రసాద్, పాంద్రు రాంబాబు, జంగిటి రాము, యనబోయిన కోటేశ్వరరావు, శ్యామల వెంకటేష్, కారం రాంబాబు, పార్టీ సోషల్ మీడియ అధ్యక్షులు దామెర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ : బిఆర్ఎస్



ప్రజాగొంతుక (పాపన్నపేట, అక్టోబర్ 27) మండల పరిధి లోని మిన్పూర్ గ్రామానికి చెందిన వడ్ల సదాశివుడు శనివారం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మెదక్ బిఆర్ఎస్ నాయకులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి సోమవారం మండల నాయకులతో కలిసి అ గ్రామానికి విచ్చేసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పార్టీ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్,ఏడుపాయల మాజీ చైర్మన్ బాలాగౌడ్,నాయకులు లింగారెడ్డి,వెంకట్రామ్ రెడ్డి,కొత్తూరి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# చట్ పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ తొండ అంజయ్య.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ రామచంద్రపురం అక్టోబర్ 27.ఈరోజు రామచంద్రపురం భారతి నగర్ 111 112 డివిజన్ల యూపీ బిహారీలు ఈరోజు రాయ సముద్రం చెరువులో గల బతుకమ్మ ఘాట లో చట్ పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య కురుమ ఆ యొక్క కార్యక్రమంలో ప్రత్యేక పూజలు చేసి అందరూ బాగుండాలని ఆ భగవంతుని కోరుకోవడం జరిగింది ఎప్పుడు బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పడం జరిగింది ఆ యొక్క కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య ని యూపీ బీహార్లు శాలువాలతో సన్మానించడం జరిగింది వారితోపాటు మల్లేష్ ఇతరులు పాల్గొనడం జరిగింది.




# కార్తీకమాసం వేళ ఓదెలలో భక్తి జ్వాలలు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా భక్తి శ్రద్ధలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మల్లికార్జున శివలింగానికి అబిషేకాలు, అలంకరణలు, పుష్పార్చనలు, మహా నైవేద్యాలు సమర్పించారు. అనంతరం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని సామూహిక దీపారాధనలో భాగస్వాములయ్యారు. ఆలయ ప్రాంగణం శివనామ స్మరణతో మార్మోగింది. మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి నైవేద్యాలతో, దీపాలతో పాల్గొని భక్తిరసాన్ని పంచారు. అర్చక సిబ్బంది కార్తీకమాసంలో ప్రతి సోమవారం ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహిస్తామని తెలిపారు. గ్రామస్తులు, పరిసర ప్రాంతాల భక్తులు గణనీయంగా హాజరై స్వామి దర్శనం పొందారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు దీపాల కాంతులతో కళకళలాడాయి.



# మా ప్రాణాలను కాపాడండి తహశీల్దార్ సాబ్.ప్రజావాణిలోవినతి

సత్తుపల్లి అక్టోబర్ 27 ప్రజా గొంతుకు న్యూస్ రాంబాబు:మా ప్రాణాలు కాపాడండి తహశీల్దార్ సాబ్ అంటూ సోమవారం ఖమ్మంజిల్లా వేంసూరు మండల తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో తహశీల్దార్ మాణిక్ రావు కు మండల పరిధిలోని కుంచపర్తి గ్రామానికి చెందిన చిరు వ్యాపారి వనమా శ్రీనివాసరావు మోర పెట్టుకున్నారు.వినతిపత్రాన్ని ఇచ్చారు. వివరాలలోకి వెళితే వారి ఇంటి పక్కన నివసించే వారు స్నానం చేసిన వ్యర్ధ నీటిని వారి ఇంటిలో ఇంకుడు గుంత తీసి ప%శీ%పకుండా నేరుగా బయటకు వదులుతున్నారని దీంతో శ్రీను ఇంటి ముందు సైడ్ డ్రైన్ లేకపోవడంతో అట్టి వ్యర్థ నీరు నిలిచి పారిశుధ్యం పడకేసిందనీ తన భార్య రమాదేవి కు టైపాయిడ్,బ్లైడ్,యూరిన్ ఇన్ఫెక్షన్ లు వచ్చిన దుస్థితి ఏర్పడిందని శ్రీనివాసరావు మీడియా ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.ఏడాదిగా గ్రామ పంచాయతీ కార్యదర్శి కు విన్నవించినా ఫలితం లేదని,మొక్కుబడిగా నోటీసు ఇచ్చారని దానివల్ల ఎటువంటి ఉపయోగం లేదని చట్ట విరుద్ధంగా ఉన్న వారికి కరెంట్,రేషన్,పెన్షన్ కటింగ్ చేయాలని చట్టాలు చెబుతున్న చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా స్పందించి తమ ప్రాణాలను కాపాడాలని వేడుకొన్నారు.ఈ కార్యక్రమంలో: ఆర్యవైశ్య సంఘం జిల్లా,మండల ఉపాధ్యక్షులు పసుమర్తి శ్రీను,సీనియర్ నాయకులు కొణిజర్ల రాంబాబు, మర్లపాడు నాయకులు యశోద హరి రామకృష్ణ,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్,కిన్నెర మారేష్,ఉయ్యూరు రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఎక్కడ? పోలీసులకే రక్షణ లేదు

రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ యువ నాయకులు కర్రెడ్ల నరేందర్ రెడ్డి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 27:) రాష్ట్రంలో ఏం జరుగుతుంది. రక్షణ కల్పించాల్సిన రక్షక బట్టలకే రక్షణ లేకపోతే, సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటి. డీసీపీ పై కత్తితో దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం, దాడికి యత్నం చేసిన దుండగుడిని కఠినంగా శిక్షించి రాష్ట్రంలో చెలరేగిపోతున్న రౌడీ మూకలను వెంటనే అదుపులోకి తీసుకొని వారిపై కఠిన శిక్ష విధించే విధంగా చర్యలు చేపట్టాలని



డిమాండ్ చేస్తున్నాం ముఖ్యంగా రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ రోజురోజుకు క్షీణించిపోతుంది, హోం శాఖ మంత్రి నియమించి రాష్ట్రంలో శాంతిభద్రతలను విఘాతం కలగకుండా చూడాలండి రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రంలో ఇలానే జరిగితే సామాన్య ప్రజలు తిరుగుబాటు చేయాల్సి వస్తుందని కూడా హెచ్చరిస్తున్నాం మొన్నటికి మొన్న కానిస్టేబుల్ నిన్నటికి నిన్న గోరక్షకుని పై, ఈరోజు డీసీపీ పై ఇవన్నీ చూస్తూ ఉంటే ప్రభుత్వ వైఫల్యాన్ని క్షుణ్ణంగా ప్రజలకు అర్థమవుతుంది.



# మర్రిగూడ ఎంపీ ఓ కు రోడ్డు ప్రమాదం.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): రోడ్డు ప్రమాదంలో మర్రిగూడ ఎంపీ ఓ రవికుమార్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఇవాళ ఉదయం విధులకు హైదరాబాద్ నుంచి మర్రిగూడ వెళ్తుండగా ఇబ్రహీంపట్నం చెరువు కట్టపై ఆయన ప్రయాణిస్తున్న కారును ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారు పూర్తిగా ధ్వస్వం మైంది.మరింత సమాచారం తెలియవలసి ఉంది.

# పంట నష్టం జరగకుండా జాగ్రత్తలు

## తీసుకోవాలి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం రాష్ట్రంలో తుఫాన్ ప్రభావంతో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పంటలు నష్టపోకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. సోమవారం ఆయన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీఎస్ కె. రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో పంట కొనుగోలు అంశంపై సమీక్ష నిర్వహించారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాబోయే రెండు రోజులపాటు రాష్ట్రంలో అకాల వర్షాలు పడే అవకాశం ఉందని, కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం, పత్తి, మొక్కజొన్న పంటలు తడవకుండా టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని సూచించారు. అన్ని కొనుగోలు కేంద్రాలను 100% ఓపెన్ చేసి, మౌలిక వసతుల కొరత ఉన్న చోట తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంట కొనుగోలు ప్రక్రియలో అక్రమాలకు తావులేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, తుఫాన్ ప్రభావంతో తూర్పు తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు పంట కోతలను వాయిదా వేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే కోత చేసిన పంటలను తడవకుండా కప్పి ఉంచి, నాణ్యత ప్రమాణాలు ఉన్న వాటిని వెంటనే కొనుగోలు చేయాలని సూచించారు.సీఎస్ కె. రామకృష్ణారావు మాట్లాడుతూ, రాబోయే 45 రోజులలో ధాన్యం కొనుగోలు ఉధృతంగా సాగనుందని, అధికారులు సజావుగా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నల్గొండ జిల్లాలో అక్రమ డబ్బులు వసూలు అంశంపై విచారణ జరిపి వాస్తవం తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు ఆదేశించారు. ఈ సమావేశంలో రవాణా, పౌరసరఫరాల, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం28అక్టోబర్2025

## రక్తదాన శిబిరంలో పాల్గొనండి




సి ఐ మన్మధ కుమార్ చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) మంగళవారం నాడు తేదీ 28/10/2025 ఉదయం 09.00 గంటలకు చౌటుప్పల్ టౌన్ లోని గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్ లో పోలీస్ అమరవీరుల దినం సందర్భంగా చౌటుప్పల్ పోలీస్ వారి ఆధ్వర్యములో మెగా రక్తదానం శిబిరము నిర్వహించబడునని సిఐ మన్మధ కుమార్ తెలిపారు..కావున ప్రతి ఒక్కరు ఇట్టి రక్తదాన శిబిరంకు హాజరై ఇట్టి అవకాశం ఉపయోగించుకోవాలని ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చౌటుప్పల్ పి. యస్.వారు తెలియజేశారు.

## మహిళా హక్కులకై కదం తొక్కిన ఐద్వా. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి :మల్లు లక్ష్మి.




సత్తుపల్లి అక్టోబర్ 27, ప్రజా గొంతుకు న్యూస్ రాంబాబు:మహిళా హక్కులకై కదం తొక్కిన ఐద్వా. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి మహిళలు మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి. మహిళా హక్కులను కాపాడాలి. సత్తుపల్లి ఐద్వా డివిజన్ మహాసభ సత్తుపల్లిలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ కళాభారతి వరకు మహా ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కొండపల్లి దుర్గాదేవి నగర్ లో జెండా ఆవిష్కరణ సీనియర్ నాయకురాలు ఎన్ హైమావతి. ఆవిష్కరించారు. ఈ సభలో అమరవీరులు మల్లు స్వరాజ్యం ,చిట్యాల ఐలమ్మ ,కొండపల్లి దుర్గాదేవి కి,ప్రతినిధులు పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఈ సభకు అధ్యక్షులుగా, పాకాల పాటి ఝాన్సీ, జాజిరి జ్యోతి వ్యవహరించారు ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐద్వారాష్ట కార్యదర్శి మల్లు లక్ష్మి. మాట్లాడుతూ మహిళా హక్కుల కోసం ఎందరో నాయకులు పోరాటం చేశారు. మహిళా సంఘం పోరాట ఫలితంగా ఎన్నో హక్కులను సాధించుకున్నారు.ప్రతి ఒక్కరికి రెండు లక్షల డ్వాక్రా రుణం తీసుకోవడం జరుగుతుంది.అలాగే 33 లక్షల మందికి ఇండ్ల స్థలాలు లేవని అందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు నిర్మించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నదని విద్య వైద్యం ప్రభుత్వ ఆధీనంలో అందరికీ అందుబాటులోనికి తీసుకురావాలని 33% రిజర్వేషన్ అమలు పరచాలని ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని మహిళల పైన హింసకు కారణమైన మధ్యాన్ని నిషేధించాలని అన్నారు. మైక్రో ఫైనాన్స్ వలన మహిళలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. కేరళలోని కుటుంబ శ్రీ పథకం కింద ప్రభుత్వమే మైక్రో ఫైనాన్స్ సంస్థల పైన చర్యలు తీసుకుంటుందని అదే తరహాలో తెలంగాణ రాష్ట్రంలో చర్యలు తీసుకోవాల%ఎ%న్నారు.మహిళా హక్కుల సాధనకై మహిళలందరూ చైతన్యవంతంగా ఐక్యంగా సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి జిల్లా ప్రధాన కార్యదర్శి బండి పద్మ జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ మాట్లాడుతూ మండలంలోని చింతలగుంట గ్రామంలో మహిళలకు ఉపాధి కల్పించాలని ఐద్వా నాయకులు పేర్కొన్నారు. స్థానిక మహిళలతో జనరల్ బాడీ సమావేశం నిర్వహించి మహిళా సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి శివకుమారి, షేక్ మస్తాన్ బీ మాట్లాడుతూ చింతలగుంట గ్రామంలోని మహిళలు వెనుకబడిన వర్గానికి చెందిన వారిని పేద కుటుంబాలని రోజువారి కూలి పనులకు వెళ్లి కుటుంబాలను జరుపుకుంటున్నారని, కావున మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వారికి పనులు కల్పించాలన్నారు. స్థానిక మహిళలందరూ పొదుపు గ్రూపులో నిర్వహించుకుంటున్నారని కావున పొదుపు మహిళలందరికీ ప్రభుత్వం ద్వారా కుట్టు సెంటర్లను ఏర్పాటు చేసి వారికి శిక్షణ ఇవ్వాలన్నారు. ఆ విధంగా వారికి ఉపాధి కల్పించాలని కోరారు. గ్రామంలో 9 మందితో మహిళా సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో స్థానిక మహిళలు పాల్గొన్నారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలలో రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న ఆరుగారంటీలు ఉచిత బస్సు ప్రయాణం తప్ప మిగతావి అమలు చేయడంలో విఫలమైందని, కేంద్ర ప్రభుత్వం మనువాదాన్ని ముందుకు తీసుకువచ్చి మహిళాభివృద్ధిని అణిచివేసి తిరోగమనం వైపు తీసుకెళ్తుందని దాని వలన మహిళా హక్కులకు భంగం కలిగిస్తున్నారని అలాగే కులాల మధ్య మతాల మధ్య విభేదాలను సృష్టించి ప్రజల మధ్య ఐక్యతను కాలా రాస్తుందని అన్నారు .ఈ సందర్భంగా 21 మందితో నూతన డివిజన్ కమిటీ ఎన్నికయింది.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు జొన్నలగడ్డ సునీత శిలం కరుణ గుడిమెట్ల రజిత తస్నీరు కృష్ణవేణి చెరుకు రత్నకుమారి మిట్టపల్లి నాగమణి రాణి రుద్రమదేవి తదితరులు మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.



## రక్తదాన శిబిరంలో పాల్గొన్న మర్రిగూడ పోలీసులు.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరంలో మర్రిగూడ పోలీసులు పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో మర్రిగూడ సీఐ దూది రాజు, ఎస్సై మునగాల కృష్ణారెడ్డి ,సిబ్బంది సందీప్ ,కిరణ్ ,శ్రీను ,సత్యనారాయణ పాల్గొన్నారు.



## నూతన ఎంపీడీఓ గా యువకురాలు నియామకం

సత్తుపల్లి అక్టోబర్ 27, ప్రజా గొంతుకు న్యూస్ రాంబాబు :కార్యాలయ మర్యాదలతో స్వాగతం పలికిన సిబ్బంది.ఖమ్మం జిల్లా వేంసూరు మండల ఎంపీడీఓగా నేటి తరం యువకురాలు డి.కావ్య సోమవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు.ఈమె గ్రూప్ 1 ద్వారా మొదటిగా వేంసూరు లో నియామకం అయ్యారు.కావ్య కు నియామక పత్రాన్ని ఇప్పటి వరకు విధులలో ఉన్న పరిమి రాజారావు ఆర్డర్ పత్రాన్ని అందించారు.కార్యాలయ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి హామీ ఉద్యోగులు కార్యాలయ మర్యాదలతో పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికి శాలువ కప్పి మిఠాయి తినిపించి సత్కరించారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానని కావ్య తెలిపారు.

## అర్జీల పరిష్కారంసత్వరమే చేయాలి ... అదనపు కలెక్టర్ డి.వేణు



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఅర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన దార సతీష్ గ్రామంలోని సర్వే నెంబర్ 563 లో గల 16 గుంటల ప్రభుత్వ భూమి లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వీటిని తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పాలకుర్తి మండలం కుక్కల గూడూరు గ్రామానికి చెందిన మంథని లక్ష్మీ అలియాస్ సంధ్య లొంగిపోయిన నక్సలైట్ పునరావాసం క్రింద జీవనోపాధి కోసం కుక్కల గూడూరు గ్రామ శివారు సర్వే నెంబర్ 309 లో 5 ఎకరాల భూమి కేటాయించి పట్టా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు.రామగుండం మండలం వీర్లపల్లి గ్రామానికి చెందిన భోజరాజు తన బాగోగులు పట్టించుకోకుండా ఇంటిలో నుండి గెంటేసిన తన కుమారుడు శ్రీధర్ పై తల్లిదండ్రులు వృద్ధులు పోషణ సంక్షేమ చట్టం కింద చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా రెవెన్యూ డివిజన్ అధికారిక రాస్తూ చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని అన్నారు. పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కమాన్ వాడ వాస్తవ్యులు వేణు మాధవ్ కమర్షియల్ ఏరియా లోని వెనకాల స్థలం చిత్తడిగా ఉందని, అందులో నుండి పాములు ఇళ్లల్లోకి వస్తున్నాయని, అక్కడ చిత్తడి లేకుండా శుభ్రం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రమోద్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్): గ్రేటర్ 14 డివిజన్ బాలాజీ నగర్ గ్రామానికి చెందిన ఎంఎస్ఎఫ్ నాయకుడు ఇనుముల ప్రమోద్ 28వ జన్మదిన వేడుకలు మార్కెట్ ఆవరణలో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడప మహేష్ విచ్చేసి కేక్ కట్ చేసి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా మీకు ఉండాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో గడ్డం రాజేష్. జన్ను సుధాకర్.గిన్నారపు రాజు.కొండా సాయి సౌరం అభిలాష్.ఎర్ర అజయ్. పల్లకొండ గోపి. బొక్క మనోహర్. తదితరులు పాల్గొన్నారు.

### లాటరీ ద్వారా పారదర్శకంగా మద్యం షాపుల

## కేటాయింపు ఖరారు - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ







ప్రజా గొంతు పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం లాటరీ పద్ధతి ద్వారా పారదర్శకంగా పెద్దపల్లి జిల్లాలో మద్యం షాపులు కేటాయింపు చేయడం జరిగిందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తెలిపారు.సోమవారం బంధంపల్లిలోని స్వరూప గార్డెన్స్ లో నిర్వహించిన మద్యం (ఏ4) షాపుల కేటాయింపు ప్రక్రియలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న 74 ఏ4 మద్యం షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గౌడ కులస్థులకు 13 షాపులు, ఎస్సీలకు 8 షాపులు రిజర్వ్ చేసి సదరు షాపులను లాటరీ ద్వారా కేటాయించామని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న 74 ఏ4 మద్యం షాపులకు 1507 దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తుదారుల సమక్షంలో పారదర్శకంగా లాటరీ పద్ధతిన మద్యం షాపుల కేటాయింపు చేశామని అన్నారు. మద్యం షాపుల కేటాయింపు మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. మద్యం షాపులను దక్కించుకున్నవారు ప్రభుత్వం నిర్దేశించిన ఎక్సైజ్ టాక్స్ వార్షిక పన్నులో 6వ వంతు వెంటనే చెల్లించి కన్ఫర్మేషన్ లెటర్ తీసుకోవాలని సూచించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి,దరఖాస్తు దారులు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు



## ఎల్ఈడి టీవి ని అందజేసిన నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యడవల్లి సైదులు..

ప్రజా గొంతుక ప్రతినిధి/, ఖమ్మం ..నేర నియంత్రానికి సీసీ కెమెరాలు ఎంత తోడ్పాటున అందిస్తాయని రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి గారు అన్నారు.పైనంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు యడవల్లి సైదులు 15వేల రూపాయలు విలువచేసే ఎల్ ఈ డి టీవీ నీ అందజేశారు.నేర నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంత తోడ్పాటున అందిస్తాయని సీసీ కెమెరాలు గ్రామ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి సిఐ సంజీవ్, ముదిగొండ సీఐ మురళి ఎస్ఐ సంతోష్,ఏఎస్ఐ,నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడవల్లి నాగరాజు,మారగాని అంజయ్య, యడవల్లి సైదులు,మారగాని గోవర్ధన్,మారగాని సైదులు,మారగాని ధనమూర్తి,కలకుంట్ల వీరన్న,మారగాని మహేష్ తదితరులు పాల్గొన్నారు..



## శతాబ్దిఉత్సవాలలోభాగం గాఆర్ఎస్ఎస్ఆధ్వర్యంలో

ఘనంగాపథసంచలనకార్యక్రమం. శాంతినగర్,ఖండవాసులు.ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా. శతాబ్దిఉత్సవాలలోభాగంగారాష్ట్రీయస్వయంసేవక్,సంఘ్,ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం శాంతినగర్ పట్టణంలో శ్రీ రాఘవేంద్ర పాఠశాల నుండిపట్టణపురవీధుల గుండాపథసంచలనంకార్యక్రమంనిర్వహించారుఈ కార్యక్రమంలోభాగంగా చాగాపురం గ్రామ శాఖ ప్రతినిధి కురువ లోకేష్సారథ్యంలోభారతదేశం గొప్పది ఈ దేశం మనకు ఎంతోఅవకాశంఇచ్చింది.అటువంటిభారతదేశానికి మన వంతుగా దేశభక్తిని కలిగి ఉందాం అనేభావనతో,దేశసేవకుకొంతసమయంకేటాయిద్దాం,దేశసేవకుఅంకితంఅవుదాంఅనేఆలోచనలతో,చాగాపురంశాఖ చిన్నారులు వైష్ణవం కృష్ణ తేజ, భూపతి గౌడ కురువ విష్ణువర్ధన్, శివ చరణ్,రాంచరణ్,వీరన్న సంతోష్, తిరుమలేష్, సుధాకర్,శివతదితరులుపాల్గొనివారిదేశభక్తినిచాటుకున్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

### నిరుద్యోగ గిరిజన యువతి, యువకులు

## వినియోగించుకోవాలి... జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సంగీత

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం డీట్ వేదికను నిరుద్యోగ గిరిజన యువతి, యువకులు వినియోగించుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సంగీత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణా డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ (డీట్) సంచాలకులు నిరుద్యోగ గిరిజన యువతీ యువకులకు/ ఉద్యోగార్ధులకు తెలంగాణా డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ (డీటైల్స్) ఆన్లైన్ వెబ్ సైట్ %ఫ్త్రీజూం://సవవ్.వశ్రీఖఅస్త్రుఋఋ.స్త్రశీజ.ఱఅ% ప్లాట్‌ఫామ్ ద్వారా ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని తెలిపారు. పెద్దపల్లి జిల్లా నందు ఆసక్తి గల నిరుద్యోగ గిరిజన యువతీ యువకులు / ఎస్టీ ఉద్యోగార్థులు ఇట్టి అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రైతు రీకాల్ చట్టం పై కీలక ప్రకటన : కోలికపోగు ప్రభు మాదిగ :



సత్తుపల్లి అక్టోబర్ 27, ప్రజా గొంతుకు న్యూస్ : రాంబాబు. ఖమ్మం జిల్లా, పెనుబల్లి మండలం, రామచంద్రరావు బంజర గ్రామ పంచాయతీ, సత్తుపల్లి నియోజకవర్గం మానవహక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రైతుల రీకాల్ చట్టంపై అవగాహన సమావేశం తెలంగాణ రాష్ట్రంలో రైతుల సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో, రైతులకు రీకాల్ హక్కు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మానవహక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో అవగాహన సమావేశం జరిగింది.సమావేశంలో ఎంఎస్పి నాయకులు కొలికపోగు ప్రభు మాదిగ మాట్లాడుతూ ..ప్రతీ రైతుకు తన తరఫున ఎన్నికైన ప్రతినిధిపై హక్కు ఉండాలి. రైతులు నమ్మి ఎన్నుకున్న నాయకులు రైతు కోసం పనిచేయకపోతే వారిని తిరిగి పిలిపించే అధికారం రీకాల్ హక్కు ఉండాలినీ ఆయన తెలిపారు. రాష్ట్రం మొత్తం రైతులు ఒక్కటై రైతు రీకాల్ చట్టం కోసం కదలాలి. ఈ చట్టం అమల్లోకి వస్తేనే నిజమైన రైతు న్యాయం జరుగుతుంది. తెలంగాణలో రైతులకు న్యాయం చేసే చట్టం తీసుకురావడంలో ప్రభుత్వానికి నిబద్ధత అవసరం అన్నారు.సమావేశంలో మానవహక్కుల పరిరక్షణ సమితి సభ్యులు, స్థానిక రైతులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి : టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 27 (ప్రజాగొంతుక) : జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా.. బేగంపేటలోని హోటల్ ద ప్లాజాలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, తదితర శాసనసభ్యుల సమక్షంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశంలో శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, పంజాగుట్ట కార్పొరేటర్, కార్పొరేటర్లు బాబా ఫాసియుద్దీన్, సీఎన్ రెడ్డి, అల్విన్ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గారు భారీ మెజారిటీతో గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలు, ఎత్తుగడలు, కార్యాచరణకు సంబంధించి సమావేశంలో చర్చించుకున్నట్లు తెలిపారు. విద్యావంతుడు, యువతలో మంచి పేరు ఉన్న వ్యక్తి, జూబ్లీహిల్స్ నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నిలబెట్టే సత్తా ఉన్న నవీన్ యాదవ్ ని గెలుపుంచుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.




## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను

### వెంటనే పరిష్కారించాలి : డీసీ శశిరేఖ

శేరిలింగంపల్లి ప్రతినిధి, అక్టోబర్ 27 (ప్రజాగొంతుక) : చందానగర్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 20 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. అందులో ఇంజినీరింగ్ విభాగంలో 3, టౌన్ ప్లానింగ్ విభాగంలో 07, రెవిన్యూ -5 ,విద్యుత్ 1, యుబిడి 2, ఏఎంఓహెచ్ 2, పిర్యాదులు అందాయని అధికారులు తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు డిప్యూటీ కమిషనర్ శశిరేఖ సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఏసీపీ నాగిరెడ్డి, ఏఎంఓహెచ్ కేఎస్ రవి, ఇతర శాఖల అధికారులు శ్రీదేవి, చిన్న, సమీర, లక్ష్మీ ప్రియతో పాటు ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి



ఏసీపీ తిరుపతిరెడ్డి పిలుపు... ప్రజా గొంతుక ప్రతినిధి / ఖమ్మం నేలకొండపల్లి మండలం పోలీస్ అమరవీరుల వారోత్సవాలు భాగంగా ఈనెల 31 న నిర్వహించే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఏసిపి తిరుపతిరెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు.. ఈ రక్తదాన శిబిరంలో అధిక సంఖ్యలో యువతి యువకులు పాల్గొని విజయవంతం చేయగలరని అలాగే ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమం గురించి అవగాహన చేయాలని గ్రామ లీడర్లను కోరారు.. ఈ కార్యక్రమంలో కూసుమంచి సీఐ సంజీవ్, ముదిగొండ సీఐ మురళి స్థానిక ఎస్సై పి. సంతోష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## చందానగర్ గంగారం చెరువు వద్ద ఘనంగా చట్ పూజలు



శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 27(ప్రజాగొంతుక) : ఉత్తర భారతీయ రాష్ట్రాలకు చెందిన ప్రజలు సోమవారం చందానగర్ డివిజన్ పరిధిలోని గంగారం చెరువు, గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల చెరువు కట్టపై ఏర్పాటు చేసిన ఛట్ పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత పవిత్రంగా కొలిచే గొప్ప పండుగ ఛట్ పూజ అని, బీహార్, జార?ండ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్గఢ్, చండీగఢ్, గుజరాత్, గయ, రాంచీ, ఢిల్లీ, ముంబై తదితర ప్రాంతాల్లో ప్రముఖంగా కార్తీకమాసంలో జరుపుకునే పూజ ఛట్ పూజ అని తెలిపారు. భూమ్మీద తమకు మనుగడ కల్పిస్తున్న సూర్యభగవానుడికి కృతజ్ఞతలు చెప్పుకుంటూ, ఆయురారోగ్య, ఆనందాలను ప్రసాదించమని ప్రార్థిస్తారు. సూర్యుని ఆరాధించడంవల్ల కుష్టు వంటి దీర్ఘకాలిక వ్యాధులు కూడా నయమౌతాయని నమ్ముతారు. పవిత్ర నదిలో పుణ్యస్నానం చేసి నీటిలో వీలైనంత ఎక్కువసేపు నిలబడి సూర్యభగవానుని ఆరాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు.



ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 27:మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని పాంబండ,దొంతి, లింగోజిగూడ తండా మరియు అల్లిపూర్ తాండా, గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ, రైతులు మద్దతు ధర కల్పించే ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, పాకాల వర్షాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మధు యాదవ్, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, డైరెక్టర్లు అంజిరెడ్డి, పెంట గౌడ్,కిషన్ నాయక్, గ్రామ రైతులు సివిఆర్ యూత్ సభ్యులు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చట్ పూజ కార్యక్రమంలో పాల్గొన్న రవికుమార్ యాదవ్



శేరిలింగంపల్లి ప్రతినిధి, అక్టోబర్ 27 (ప్రజాగొంతుక) : హఫీజ్ పేట్ విలేజ్, గంగారం, నలగండ్ల గ్రామంలో నిర్వహించిన చట్ ?పూజ మహోత్సవ కార్యక్రమంలో బీజేపీ శేరిలింగంపల్లి ఇంఛార్జి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఆ సూర్య భగవానుడికి నిర్వహించిన ప్రత్యేక పూజలలో పాల్గొని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యక్ష దైవంగా భూమ్మీద మనకు మనుగడ కల్పిస్తున్న సూర్య భగవానుడికి కృతజ్ఞతలు తెలుపుతూ పూజనే ఛట్ పూజ కార్యక్రమమని, మన ఆయుస్సు కు, ప్రకృతి, జీవ జాతులు, పశు పక్ష్యాదులు ఇలా అన్ని భూమి మీద ఉండే ప్రతి ఒక్కరికి మనుగడ కల్పిస్తున్న సూర్య భగవానుడికి ఇలా కృత్ఞతలు తెలియజేయడం చాలా సంతోషకరమైన సంప్రదాయమని అన్నారు, మనందరికి ఆరోగ్యం, విజయం, దీర్ఘాయువు ఆ సూర్య భగవానుడు అందించాలని కోరుతూ ఛఠ్? పూజ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహేష్ యాదవ్, రాధాకృష్ణ యాదవ్ శ్రీనివాస్, దేవాల్ యాధావ్, నందగోపాల్ యాదవ్ పవన్, రాజేష్, సత్యనారాయణ రాజు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం మండలంలో పొదెం వీరయ్య పర్యటన



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలంలో తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం. వీరయ్య సోమవారం పర్యటించారు. ఈ పర్యటనలో మండల పరిధిలోని దబ్బనూతల గ్రామంలో పర్యటించిన ఆయన అటవీ భూములను పరిశీలించి గ్రామస్తుల సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు తీరుపై క్షేత్రస్థాయిలో సమీక్ష జరిపారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా, ఆయన వాటిపై సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రధానంగా, గ్రామంలోని లిసర్వే నెంబర్ 17లో సుమారు 30 మంది రైతులు 1985 సంవత్సరం నుండి సాగులో ఉన్నా, ఇప్పటివరకు వారికి భూయాజమాన్య హక్కు పత్రాలు అందలేదని ప్రజలు తెలియజేశారు. ఈ భూములను ఇరిగేషన్ శాఖ సీ.ఏ. భూములుగా అటవీశాఖకు బదిలీ చేయాలనే యోచనలో ఉందని తెలుసుకున్న చైర్మన్ , సీతమ్మ సాగర్ ప్రాజెక్ట్ కారణంగా ఎక్కువ నష్టపోయిన మండలాలు చర్ల మరియు దుమ్ముగూడెం కావున, ఈ ప్రాంతాల్లోని భూములు సీ.ఏ. భూముల కింద చూపకూడదని కలెక్టర్ ని ప్రత్యేకంగా కోరినట్లు తెలిపారు. అలాగే, రెవెన్యూ పట్టాల గందరగోళం విషయంపై తహశీల్దార్‌తో మాట్లాడిన ఆయన, భూభారతి వెబ్‌సైట్‌లో వివరాలు సక్రమంగా అప్డేట్ చేయాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తహశీల్దార్ వెంటనే స్పందించి ఆన్‌లైన్‌లో అవసరమైన సవరణలు చేపడతామని హామీ ఇచ్చారు.గ్రామ ప్రజలు ఇంకా త్రీఫేస్ విద్యుత్ కనెక్షన్‌లు, పాఠశాలలో అదనపు తరగతి గదులు, ఎలక్ట్రికల్ సదుపాయాలు, మరుగుదొడ్ల నిర్మాణం, సిసి రోడ్లకు సైడ్ గ్రావెల్ పనులు, నూతన అంతర్గత రహదారులు వంటి అంశాలను కూడా ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి వీటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే గ్రామంలోని 89 కుటుంబాల్లో కేవలం 17 కుటుంబాలకు మాత్రమే "ఇందిరమ్మ ఇల్లు" పథకం కింద ఇళ్లు మంజూరయ్యాయని, మిగతా లిఅర్హులందరికీ ఇళ్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరగా, ఆయన దానిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.త్రాగునీటి సమస్య విషయమై గ్రామస్తుల అభ్యర్థనపై వెంటనే ఆర్డబ్ల్యూఎస్ శాఖ అధికారులతో మాట్లాడి పరిష్కార చర్యలులి చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు వీరమాచనేని వినీల్, సీనియర్ నాయకులు నటరాజు స్వామి, తమల వెంకటేశ్వర్లు, కొల్లపూడి వరుణ్, వాసిరెడ్డి సాంబశివరావు, కాపుల శ్రీను, తిరుపతి రావులి మరియు ఇతర మండల, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## లింగంపల్లి పురవీధుల్లో ఆకట్టుకున్న స్వయంసేవకుల కవాతు



శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 27 (ప్రజాగొంతుక) : రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా శేరిలింగంపల్లి నగర్ స్వయంసేవకుల పథ సంచలన కార్యక్రమం వైభవంగా, స్ఫూర్తివంతంగా, కన్నులపండుగగా, పాల్గొన్నవారికే కాకుండా చూసేవారికి కూడా ఉత్సాహాన్నిచ్చే విధంగా జరిగింది. ముందుగా జరిగిన సమావేశంలో సికింద్రాబాద్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ అచ్చవెల్లి భాను ప్రకాశ్ తమ వక్త సందేశంలో భాగంగా మాట్లాడుతూ హిందూ సంఘటన కోసం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రారంభించబడిందన్నారు. సంఘ్ స్వయంసేవకులకు క్రమశిక్షణ, దేశభక్తి వంటి ఉన్నతమైన సద్గుణాలు అలవడే విధంగా శిక్షణనిస్తుందన్నారు. సంఘం అంచెలంచెలుగా ఎదుగుతూ అనేక సమాజసేవా కార్యక్రమాలు చేస్తూ వచ్చిందన్నారు. కన్యాకుమారిలోని స్వామి వివేకానంద స్మారక కేంద్రం, శ్రీశైలంలోని ఛత్రపతి శివాజీ స్ఫూర్తికేంద్రం, అయోధ్యలోని భవ్యమైన శ్రీరామ మందిరం సంఘ కృషివల్లనే నిర్మించబడ్డాయన్నారు. తిరుమల పవిత్రత ఏడుకొండలు కాక రెండు కొండలకు పరిమితం చేయాలన్న ప్రతిపాదన, రామసేతు విధ్వంస ప్రతిపాదన సంఘ ఉద్యమాలవల్ల ఆగాయన్నారు. సంఘ పనిని సమాజమంతాకలిసి వేగంగా ముందుకు తీసుకువెళ్లి భారతదేశాన్ని తిరిగి విశ్వగురువు స్థానంలో నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ విభాగ్ సహకార్యవాహ్ నారాయణ మూర్తి పాల్గొన్నారు. తరువాత గణవేష్ (%బఱఱటశీతీఎ%) ధరించిన స్వయంసేవక్ లు అందరూ కాళ్ళు, చేతులు ఒకేసారి, ఒకే విధంగా కదుపుతూ సైనిక కవాతులాగా మనోహరంగా పథసంచలన చేస్తూ, గుల్మోహర్ చౌరస్తా నుడి ప్రారంభం అయి ప్రశాంతి నగర్, బాపు నగర్, గోపీనగర్, నెహ్రూ నగర్, ఆదర్శనగర్ బస్తీ వీధుల్లో సంచరించారు. సంఘ ఘోష్ (%=ూా ఎబంఱఝశ్రీ ఝఱం%) లయబద్ధంగా వాదన చేస్తూ పథసంచలనకి అత్యంత ఉత్సాహం ఇచ్చింది. పరమపవిత్ర భగవాధ్వజాన్ని పుష్పాలంకృతమైన వాహనంలో తెచ్చారు. బస్తీవాసులు పూలుచల్లి అడుగడుగునా స్వాగతం పలికారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం28 అక్టోబర్2025




## ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే నాయకుడు లంకల దీపక్ రెడ్డి :కార్పొరేటర్గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి ప్రతినిధి, అక్టోబర్ 27 (ప్రజాగొంతుక) : జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్‌పేట్ డివిజన్ లోని ఓయూ కాలనీ ప్రాంతంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి స్థానిక బీజేపీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ నవంబర్ 11న జరగబోయే ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజా శ్రేయస్సు, అభివృద్ధి పారదర్శక పాలన కోసం బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని మద్దతు ఇవ్వాలని, ఆయన విజయం ద్వారానే ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ఎన్నికల్లో పోటీ చేస్తున్నారే తప్పా ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడూ పట్టించుకోలేదని విమర్శించారు. బీజేపీ మాత్రమే ప్రజలతో మమేకమై వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపగల పార్టీ అని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా అభివృద్ధి దిశగా భారత్‌ను ముందుకు తీసుకువెళ్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వం ప్రజలకు విశ్వాసం కలిగించింది. అదే మార్గంలో మన రాష్ట్రం కూడా అభివృద్ధి చెందాలంటే, ఈ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి శ్రీ లంకల దీపక్ రెడ్డి గారికి ఓటు వేసి ప్రజలు తమ బాధ్యతను నిర్వర్తించాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివసింగ్ రాంచిన్, సీనియర్ నాయకులు మీన లాల్ సింగ్, వసంత కుమార్ యాదవ్, స్వామి గౌడ్, నరసింహారావు, అనిల్ గౌడ్, నందు, వరలక్ష్మి ధీరజ్, నరేందర్ ముదిరాజ్, తిరుపతి, నరసింహ రాజు, సురేష్, దుర్గారామ్, రాఘవేంద్ర, గోపాల్ భారతి భాయ్, స్థానిక బీజేపీ నాయకులు, బూత్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా.ఎస్ ఎస్ ఐ టి ప్రిన్సిపాల్ డాక్టర్:వూటుకూరి. విద్యారత్న అవార్డు.







సత్తుపల్లి అక్టోబర్ 27, ప్రజా గొంతుక న్యూస్: రాంబాబు. బ్రెయిన్ ఓ విజన్ అవార్డ్స్-2025 వారిసౌజన్యంతోసత్తుపల్లిజిఖమ్మం జిల్లా సత్తుపల్లి మండల పరిధిలోని గంగారం సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్:వూటుకూరి.శేషారత్నకుమారి కి భారత ఎడ్యుకేషన్ ఎక్ లెన్స్ అవార్డు వారి విద్యారత్న అవార్డు-2025లభించింది. ఈ అవార్డు 25 సంవత్సరాలుగా పరిశోధన మరియు విద్యా రంగం యొక్క ఆదర్శప్రాయమైన సహకారాన్ని గుర్తించడం, సమాజం పట్ల అచంచలమైన నిబద్ధతతో విద్య.సామాజిక కార్యక్రమాలలో సేవలందిస్తున్నందుకు గుర్తింపుగా డాక్టర్:వూటుకూరి.శేషారత్నకుమారి కి అక్టోబర్ 25%ష్ట్ర% 2025న విద్యారత్న అవార్డు-2025సగర్వంగా అందించబడింది.. డిపార్ట్ మెంట్ అఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, టి హబ్ హైదరాబాద్, నాస్కామ్ మరియు బ్రెయిన్ ఓ విజన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గణేష్ నాగ్ దొడ్డి మాట్లాడుతూమా స్పాన్సర్ల సహకారం మరియు మద్దతుదారుల ఔదార్యంతో భారత ఎడ్యుకేషన్ ఎక్ లెన్స్ అవార్డు వారి విద్యారత్న అవార్డు-2025కు డాక్టర్:వూటుకూరి.శేషారత్నకుమారి ని ఆన్ లైన్ ఓటింగ్ లో 2.9లక్షల మంది పాల్గొన్నగా భారతదేశం లో 20 రాష్ట్రాల నుంచి వచ్చిన 3000 మంది నామినేషన్ లో 12 కేటగిరీల్లో 250 మందికి అవార్డు రావడం జరిగిందని చెప్పారు. విద్య రంగంలో అంకితభావంతో పని చేసేవారిని ప్రోత్సాహకంగా అందించబడుతుందని ప్రోత్సాహాన్ని అందించడం లేదా ప్రేరేపించబడే పరిస్థితిని చూపినందుకు ప్రతిష్టాత్మకమైన భారత ఎడ్యుకేషన్ ఎక్ లెన్స్ అవార్డు వారి విద్యారత్న అవార్డు -2025తో హైదరాబాద్ లో సత్కరించింది. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికులు, హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత,రాజ్యసభ సభ్యులు మరియు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి.పార్థసారథిరెడ్డి , విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి.అన్విద భారత ఎడ్యుకేషన్ ఎక్ లెన్స్ అవార్డు వారి విద్యారత్న అవార్డు -2025 సాధించిన ప్రిన్సిపాల్ ను వర్చువల్ రియాలిటీ సిస్టమ్ వి ఆర్ ఎస్ ద్వారా అభినందనలు.శుభాకాంక్షలు తెలియజేసారు.కళాశాల సెక్రటరీ.కరస్పాండెంట్ దాసరి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అరుదైన విషయంగా భావిస్తూ గతంలో కూడా ఇదే భారత ఎడ్యుకేషన్ ఎక్ లెన్స్ అవార్డుల వారి ఆర్గనైజషన్ లో తమ కళాశాల ప్రిన్సిపాల్ కి ఉత్తమ అధ్యాపిక, ద్రోణాచార్య అవార్డులు రావడం జరిగిందని అభినందన సభలో శుభాకాంక్షలు తెలియజేసారు. డాక్టర్:వూటుకూరి.శేషారత్నకుమారి మాట్లాడుతూ సమాజం పట్ల తాను నిర్వహించిన బాధ్యతలను గుర్తింపుగా ఈ అవార్డు రావడంతో తన బాధ్యతలను ఇంకా ఎక్కువగా వ్యవహరించవలసి ఉంటుందని చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా,జిల్లా వ్యాప్తంగా అత్యున్నతమైనదిగా పరిగణించబడుతున్న ఈ భారత ఎడ్యుకేషన్ ఎక్ లెన్స్ అవార్డు వారి విద్యారత్న అవార్డు -2025 రావడానికి అనేక అంశాలను పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మరియు సియస్ఈ విభాగాధిపతి డాక్టర్ షేక్.యాకూబ్ , కళాశాల కంట్రోలర్ అఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ పాములు.శేఖర్ బాబు, కళాశాల ట్రైనింగ్.ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్:డియన్ వి.కృష్ణారెడ్డి , కళాశాల ట్రిపుల్ ఈ విభాగాధిపతి కోట.రామకృష్ణప్రసాద్ , కళాశాల సైన్స్, హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ షేక్.మీరాసాహెబ్ , కళాశాల ఏఐ%డ%యంయల్, ఏఐ.డియస్ విభాగాధిపతి డాక్టర్:తోటకూర.వీరన్న మెకానికల్ విభాగాధిపతి ఇంజనీరింగ్ వి. వెంకటరామి రెడ్డి పాల్గొన్నారు. ఈ భారత ఎడ్యుకేషన్ ఎక్ లెన్స్ అవార్డు వారి విద్యారత్న అవార్డు -2025 సాధించిన కళాశాల డాక్టర్:వూటుకూరి.శేషారత్నకుమారి ని కళాశాల ఫ్యాకల్టీ మెంబర్స్,విద్యార్థినీ,విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## యూనియన్ ఆఫీస్ ప్రారంభించిన

ఖమ్మం టౌన్ ఫ్లవర్ మర్చంట్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నగరంలో



వివిధ ప్రాంతాల్లో పూలు అమ్ముకొనే వారికి ఖమ్మం టౌన్ ఫ్లవర్ మర్చంట్ యూనియన్ స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రం ఏరియాలో యూనియన్ కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖమ్మం టౌన్ ఫ్లవర్ మర్చంట్ యూనియన్ గౌరవ సలహాదారులు షేక్ మహమూద్, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు షేక్ మోయిన్,షేక్. ఖాజా మాట్లాడుతూ. ఖమ్మం నగరంలో వివిధ ప్రాంతాల్లో సుమారు మూడు వందల మంది రకరకాల పూల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నేపథ్యంలో వారికి ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు సమస్యల పరిష్కారానికి ఫ్లవర్ మర్చంట్ యూనియన్ ఆఫీస్ మరియు యూనియన్ సభ్యులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యాలయం యూనియన్ గౌరవ సలహాదారులు షేక్ మహమూద్ చేతులు మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ శ్రీను, షేక్ నర్సార్, ఉపాధ్యక్షులు ఎం రామకృష్ణ, సహాయ కార్యదర్శి ఆర్ వెంకన్న, కోశాధికారి షేక్ శభాష్ అహ్మద్ కన్వీనర్ మహమ్మద్ ముజాహిద్, కో కన్వీనర్ డి సురేందర్ సిపిఐ 44వ డివిజన్ కార్యదర్శి యూనియన్ ఇంచార్జ్ దుంగ్రోతు శేఖర్ నాయక్, షేక్ ఇస్మాయిల్, శివ, షేక్ . రంజాన్ ఆలీ, షేక్. మహిబూబ్,జానీ, మరియు కమిటీ సభ్యులు కృష్ణవేణి, లాల్ బి, ముంతాజ్,రజిత పాల్గొన్నారు.




## ప్రభుత్వానికి దరఖాస్తు ఫీజు రూపేనా రూ:లు 147 కోట్ల 18 లక్షల ఆదాయం.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ నల్లగొండ జి ల్లాలో సోమవారం మద్యం దుకాణాల ఎంపిక కార్యక్రమాన్ని లక్కీ డ్రా ద్వారా పారదర్శకంగా, విజయవంతంగా ని ర్వహించినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్స్ లో 2025 -27 సంవత్సరానికి సం బంధిం చి జిల్లాలోని 154 మద్యం దుకాణాలకు వచ్చిన 4906 దర ఖాస్తు ల నుండి లక్కీ డ్రా ద్వారా ఎంపిక కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా ఒక్కో షాపుకు లక్కీ డ్రాను తీసి దుకాణదారులను ఎంపిక చేశారు. ఈ సం దర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా క లెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని మొత్తం 154 మద్యం దుకాణాలకు 4906 దరఖాస్తులు వచ్చా యని తెలిపారు. ప్రభుత్వానికి దర ఖా స్తుల ఫీజు రూపేనా 147 కోట్ల 18 లక్షల రూపాయల ఆదాయం వ చ్చిందని వెల్లడించారు.రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల దరఖాస్తులలో జిహెచ్ ఎంసి తర్వాత నల్లగొండ జిల్లా రెండవ స్థానాన్ని పొందిందన్నారు. మద్యం దు కాణాల ఎంపిక ప్రక్రియ కార్యక్రమం మొత్తాన్ని వీడియోగ్రఫీ ద్వా రా రికార్డు చేయడం జరిగిందని, మద్యం దుకాణాలకు ఎంపికైన వా రు సంవత్సరం లైసెన్స్ ఫీజులో 1/6 వ వం తు ఈనెల 28 లోగా చె ల్లించాలని చెప్పారు. మద్యం దుకాణాల ఎంపిక కార్యక్రమాన్ని పూ ర్తి చేసిన అనంతరం నివేదికను ప్రభుత్వానికి పంపడ%శీ% జరుగు తుందని ఆమె వెల్లడించారు.ఇదిలా ఉండగా నల్లగొండ జిల్లాలో గౌడ సామాజిక వర్గానికి 34 మ ద్యం దుకాణాలు, ఎస్సీలకు 14ఎస్టీలకు 4దుకాణాలను కేటా యిం చడం జరి గిందని ఎక్సయిజ్ సూపరింటెం డెం ట్ సంతోష్ తెలిపా రు.ఈ కార్యక్ర మంలో నల్లొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, ఎక్సైజ్ అధి కారులు, తదిత రులు హాజరయ్యారు.

## యువతలో మత్తు వ్యసనంపై అవగాహన...



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "నషా ముక్త్ భారత్ %-% యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమం"ను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చకిలం అమరేందర్ మాట్లాడుతూ, యువత దేశ భవిష్యత్తు అని, వారిలో మత్తు పదార్థాల పట్ల ఆసక్తి పెరగకుండా సమాజం కట్టడి చేయాలని పేర్కొన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్ప్రభావాలను విద్యార్థులకు వివరించారు. ఒక్కసారి మత్తుకు బానిసైనవారు జీవితాన్ని చీకటిలోకి నెట్టేసుకుంటారని హెచ్చరించారు. యువత తమ లక్ష్యాలపై దృష్టి పెట్టి, ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అవలంబించాలన్నారు.విద్యార్థి కౌన్సిలర్ పైండ్ల శంకర్ విద్యార్థులందరితో యాంటీ డ్రగ్స్ ప్రతిజ్ఞ చేయించారు. మత్తు పదార్థాల వినియోగం నిర్మూలనలో ప్రతి విద్యార్థి బాధ్యతగా వ్యవహరించాలన్నారు.

## పత్తి, మొక్కజొన్న కొనుగోళ్లపై దృశ్య శ్రావణ మాధ్యమం ద్వారా సలహాలు



– వ్యవసాయ అధికారి భాస్కర్ ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం రైతు నేస్తం కార్యక్రమం లో భాగంగా పత్తి, మొక్కజొన్న పంటల మద్దతు ధర కొనుగోళ్లపై రైతులకు మార్గదర్శకత్వం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. హైదరాబాద్ నుండి వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి ఐఏఎస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం మంగళవారం దృశ్య శ్రావణ మాధ్యమం ద్వారా ప్రసారం కానుంది. మండలంలోని గుండ్లపల్లె, పోత్కపల్లి, ఓదెల రైతు వేదికల్లో ఈ ప్రసారం ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వానాకాలం పండించిన పత్తి, మొక్కజొన్న పంటలను ప్రభుత్వ నిర్ధారిత మద్దతు ధరకు విక్రయించడానికి రైతులు సరైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రైతులకు కొనుగోలు విధానం, తేమ శాతం, నాణ్యత ప్రమాణాలు, మార్కెట్ యార్డుల వివరాలు తదితర అంశాలపై ఈ కార్యక్రమం ద్వారా వివరాలు అందించబడతాయని తెలిపారు.రైతు సోదరులు అధిక సంఖ్యలో హాజరై ఈ సలహాలు, సూచనలు వినియోగించుకోవాలని, పంటను సరైన సమయంలో విక్రయించి లాభదాయకంగా వ్యవహరించాలని భాస్కర్ పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు చేపడుతోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## మంత్రి బండి సంజయ్‌ను కలిసిన బిజెపి నేత రూపురెడ్డి ఆదిరెడ్డి



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ రూపురెడ్డి ఆదిరెడ్డి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిణామాలు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ బలోపేతం, గ్రామీణ స్థాయిలో బిజెపి కార్యకలాపాలు, పార్టీ తీరుతెన్నులు, ప్రజల మద్దతు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.

## సమాజ శ్రేయస్సులో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకం..



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంసమాజ శ్రేయస్సులో పాత్రికేయుల పాత్ర చాలా కీలకమైనదని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్ అన్నారు.సోమవారం ఆయన సీనియర్ పాత్రికేయుడు జిలుకర రమేష్ ను మొట్లపల్లిలోని వారి నివాసంలో పరామర్శించారు.అతని ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.ఇటీవల రమేష్ కాలికి తీవ్ర గాయమై,ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో కాలుకు సర్జరీ చేసుకున్న విషయం పాఠకులకు విధితమే.తరువాత ఆస్పత్రి నుంచి డిశ్చార్జయి మొట్లపల్లిలోని తన ఇంటికి వచ్చారు.విషయం తెలుసుకున్న బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్ మొట్లపల్లిలోని అతని నివాసాన్ని సందర్శించి,పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఆరోగ్య రీత్యా త్వరగా కోలుకోవాలని కోరారు.ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ప్రజలకు వారధులుగా ఉంటూ ప్రజలకు వాస్తవాలను అందించడం,ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేయడం,ప్రజా సమస్యలపై అవగాహన కల్పించడం, సమాజ అభివృద్ధికి దోహదపడటం,వారు సమాజంలో మార్పు తీసుకురావడంలో సహాయపడతూ ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తారన్నారు.వారితో పాటు పరామర్శించిన వారిలో బిజెపి మండల కార్యవర్గ సభ్యులు బైరి రాజా వీరు,శక్తి కేంద్రం ఇంచార్జ్ సముద్రాల శ్రీనివాస్ లు ఉన్నారు.